19 . 07. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 51 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## ఆదివాసుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

- ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ వెలుతురు జులై 18: ఆదివాసుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్





# రాసిపెట్టుకో.. మరో పదేళ్లు మాదే అధికారం

- ఉమ్మడి ఎపికన్నా..కెసిఆర్ హయాంలోనే దోపిడీ
- పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు
- అక్కున చేర్చుకుని ఎంపిగా గెలిపిస్తే మోసం చేసిండు
- కెసిఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు
- శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- కెసిఆర్పదేళ్ల పాలనపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్

*పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు.*

**కొల్లాపూర్,జులై 18( వెలుతురు):** పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల

## ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి



**నాగార్జునసాగర్,జులై18( వెలుతురు):** రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రాజెక్టుల ఆధునీకరణ జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్‌ప్లాంట్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని భట్టి విక్రమార్క అన్నారు.

### గురుకుల విద్యార్థుల విషయంలో

## నిర్లక్ష్యం వహిస్తే సహించం

- మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం..
- ఇటీవల గురుకులాల్లో జరుగుతున్న వరుస సంఘటన లపై మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు.
- ప్రిన్సిపాల్ లు ,టీచర్ లు పిల్లలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి
- ఏదైనా సంఘటన జరిగినప్పుడు పై అధికారుల దృష్టికీ తీసుకురావాలి
- పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడం లో రాజీపడద్దు, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కటిన చర్యలు తప్పవు
- పిల్లలకు పోషకాలతో పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచింది, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి.
- పాఠశాలలో శుభ్రత పాటించాలి..
- విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలి
- గురుకులాల్లో ఏ సంఘటన జరిగిన అధికారులదే బాధ్యత



## మూమునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించిన కెసిఆర్

- వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు
- నేడు పనుల పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రికిషన్ రెడ్డి



**హైదరాబాద్,జులై 18( వెలుతురు):** వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా

## ఒక్క కేసులోనూ ఆధారం చూపలడం లేదు

- లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ మరోమారు విమర్శలు

## లోకల్ బాడీ ఎన్నికల నినాదం తిట్లు, బూతులేనా?



- ప్రజా సమస్యలను గాలికొదిలేసి తిట్లతోనే ఎన్నికలకు వెళతారా?
- ఏ ప్రభుత్వంవల్ల పంచాయతీలకు నిధులొచ్చి అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధమా?
- డేట్, టైం, గ్రామ పంచాయతీ మీరే డిసైడ్ చేయండి
- బహిరంగ చర్చకు బీజేపీ సిద్ధం
- 11 ఏళ్ల మోడీ పాలనలో గ్రామాలవారీగా కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చిద్దాం రండి..
- స్థానిక ఎన్నికల్లో దగాపడ్డ మాజీ సర్పంచులే బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు
- దశాబ్దాల కల రైల్వే మ్యానుఫాక్చర్ యూనిట్ అతి త్వరలో ప్రారంభం కాబోతోంది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి
- అవినీతి స్కాంలలో కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా కాంగ్రెస్ రక్షణ కవచంగా మారింది
- 6 గ్యారంటీలపై కాంగ్రెస్ ను నిలదీయకుండా బీఆర్ఎస్ టైంపాస్ రాజకీయాలు చేస్తోంది
- జనగాంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు 60:40 శాతం చొప్పున ఇండ్లను పంచుకుంటూ పేదల పొట్ట కొడుతున్నాయి
- కిషన్ రెడ్డి ఫోన్ ను కూడా బీఆర్ఎస్ ట్యాపింగ్ చేసింది... కేసీఆర్ ను ఆయన కాపాడతారని ఆరోపించడం సరికాదు
- 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకు అందించాల్సిందే
- జనగాంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్...
- బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించాల్సిందే
- స్థానిక ఎన్నికలపై బీజేపీ జిల్లా నేతలకు దిశానిర్దేశం

**జనగామ వెలుతురు జూలై 18:** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలను, అభివృద్ధిని పక్కనపెట్టి పరస్పరం బూతులు తిట్టుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. "ఒకాయనేమో 'అరే హౌలే, రా, బే, చెప్పుతో కొడతా, నీ బొంద' అంటూ బూతులు తిడితే ఇంకొకాయనేమో 'డ్రగ్స్, హీరోయిన్, బే' అని తిట్టుకుంటూ, సవాళ్లు విసురుకుంటూ టీవీల్లో, పేపర్లలో వార్తలకెక్కుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న

## గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో... గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం

- ఉత్పత్తి...స్టోరేజీ వంటి అంశాలపై పరిశోధనలు
- గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సూచనలు

**అమరావతి,జూలై18( వెలుతురు):** గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు ఈ విషయంపై పరిశోధనలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ హైడ్రోజన్ కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది.. 500 గిగావాట్ల హరిత





## ఛత్తీస్‌ఘడ్ మద్యం కుంభకోణం కేసు

- మాజీ సిఎం బఘేల్ నివాసలో ఇడి సోదాలు
- సిఎం తనయుడు చైతన్య బఘేల్ అరెస్ట్

## పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

- రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,జూలై18( వెలుతురు):** గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం

**హైదరాబాద్,జులై 18( వెలుతురు):** నగరంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు

(మొదటి పేజీ తరువాయి..)

## ఆదివాసుల సంక్షేమానికి
# కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంది



పేర్కొన్నారు, సత్నాల. జైనథ్ బేల మండలాల్లో ప్రధానమంత్రి జన్ మన్ నిధుల నుంచి మల్టీపర్పస్ సెక్టార్లకు వారు భూమి పూజ చేశారు. పివిటిజీలు కొలం ఆదివాసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రధానమంత్రి జన్ మన్ పథకంపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. పివిటిజీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నందుకు కొంత ఇబ్బందిగా మారిందన్నారు. ప్రధానమంత్రి సడక్ యోజన కింద పివిటిజి గ్రామాలకు 66 కోట్లతో రూపాయలతో 23 రోడ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఆదివాసుల్లో వెనుకబడిన కొలం, తోటి కులస్తుల సర్వ ముఖాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు... కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు బిజెపి నాయకులు సుభాష్ మహేష్ రాము మహేందర్ అశోక్ విజయ్ సన్నీ కరుణాకర్ రెడ్డి. రత్నాకర్ రెడ్డి. ముకుందరావు రమేష్ దేవన్న తదితరులు పాల్గొన్నారు

## గురుకుల విద్యార్థుల విషయంలో
# నిర్లక్ష్యం వహిస్తే సహించం

**హైదరాబాద్ వెలుతురు జూలై 18:**

ప్రతి స్కూల్లో తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి. ఇందులో విద్యార్థులు టీచర్లు ప్రిన్సిపల్ సభ్యులుగా ఉండాలి. ఈ కమిటీ సభ్యులు ఆహారాన్ని రుచి చూసిన తర్వాతే పిల్లలకు వడ్డించాలి. విద్యార్థులకు సంబంధించి అన్ని రకాల పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలి. నైటీడ్యూటీ చేసే ఉపాధ్యాయులు స్కూల్లో విద్యార్థులందరికీ అందుబాటులో ఉండాలి. స్కూల్ పరిసరాలు అన్నీ కూడా పర్యవేక్షించాలి. విద్యార్థులకు ఏదైనా అనారోగ్యం కలిగినప్పుడు వారికి ఇచ్చే మందులను ఒకటికి రెండుసార్లు ఎం ఎన్ ఎం పరిశీలించాలి. అవసరమైన మందులు మాత్రమే విద్యార్థులకు ఇవ్వాలి. విద్యార్థులకు అందించే భోజనం తయారుచేయడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఆహార పదార్థాలను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు అందించాలి. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమలు రాకుండా అన్ని హాస్టల్స్ కి నెట్ ఏర్పాటు చేయాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అకాడమి క్యాలెండర్ ను కచ్చితంగా పాటిస్తూ పదోతరగతి, ఇంటర్ లో మెరుగైన ఫలితాలు సాధించడానికి ఇప్పటినుంచే ఉపాధ్యాయులు ప్రణాళికలు సిద్ధం చేయాలి. చాలా విద్యాసంస్థలు ప్రైవేట్ బిల్డింగ్ లోనే ఉన్నాయి కాబట్టి వాటి నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ఈ జూమ్ మీటింగ్ లో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీధర్, ఎంజేపి గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు , జాయింట్ సెక్రెటరీ తిరుపతి, అన్నీ జిల్లాలో ఆర్ సి వో లు, గురుకులాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# మూమునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించిన కెసిఆర్



పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు- తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు -ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు.యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తెలంగాణకు మోదీ ఏమి చేశారన్న వాళ్లు వినాలి.. కళ్ళతో చూడాలన్నారు. ప్రధాని శంకుస్థాపనకు వస్తే రాకుండా ఆ నాటి ముఖ్యమంత్రి ఫాం హౌస్‌లో పడుకున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సదుపాయం కల్పిస్తున్నామన్నారు.. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటే జోక్యం చేసుకుంది అంటున్నారని.. జోక్యం చేసుకోకపోతే.. ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారని కేంద్రమంత్రి అన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను కూర్చోపెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. జడ్జ్‌మెంట్ ఇవ్వడానికి ఇద్దరు ముఖ్యమంత్రులను పిలవలేదని స్పష్టం చేశారు. బనకచర్ల సమస్య పరిష్కారం కోసం పిలిచామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక పాలసీ.. అధికారంలో లేనప్పుడు మరొక్క పాలసీ అవలంబిస్తోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక పాత్రలు పోషించారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని బీఆర్ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వరన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని చెప్పారు. గోదావరి జలాల వినియోగంపైన రేవంత్ రెడ్డి ఏదైనా కార్యాచరణ రూపొందించారా అని ప్రశ్నించారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించడమే పనిగా పెట్టు-కున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిదన్నారు. బ్రిటీ-ష్ కాలంలో ఉన్న రిజర్వేషన్లను ముస్లిం రిజర్వేషన్లు ఎట్లా అవుతాయని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ ముస్లింల పేరు మీద పది శాతం రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. పది శాతం పోతే బీసీలకు దక్కేది 32 శాతం మాత్రమే అని అన్నారు. దీనివల్ల బీసీలకు మేలు జరుగుతుందా.. అన్యాయం జరుగుతుందా ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి బీసీలకే ఇవ్వాలనదే బీజేపీ విధానమని స్పష్టం చేశామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రాసిపెట్టుకో..మరో పదేళ్లు మాదే అధికారం

భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు- ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు- వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో... గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం

విద్యుత్ తయారీ చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యంగా నిర్దేశిరచుకున్నారు.. నీతి అయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది.. ఎనర్జీ తయారీకి ఖర్చును ఎలా తగ్గించాలి అని ఆలోచిస్తున్నాం అని అన్నారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు- చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మీ ఆలోచనలు వినడానికి, ఆవిష్కరణలు తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చాను. విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై దృష్టి సారించాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని అభిలషించారు. విద్యుత్ సంస్కరణలు దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే.. సంస్కరణలు అమలు చేసిన కారణంగా నేను అప్పట్లో అధికారం కోల్పోయాను.. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉంటారు.. మన ప్రధాని కూడా 500 గిగావాట్ తో డౌన్ స్ట్రీమ్ ఇండస్ట్రీగా గ్రీన్ ఎనర్జీపై కృషి చేస్తున్నారు.. ఏపీ హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించాం.. దానికి అవసరం అయినా టెక్నాలజీ మీరు తీసుకురావాలని సూచించారు. మీ అందరికి బెస్ట్ ప్లేస్ ఏపీలో ఉంది.. కాబట్టి మీరు అందరు ముందుకు రావాలని చంద్రబాబు కోరారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్ కూడా పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

గంటల సమయంలో నగరం మొత్తం మేఘావృత్తం అయింది. కాసేపటికే భారీ వాన కురిసింది. దీంతో ప్రధాన రహదారులన్ని జలమయం అయ్యాయి. ఫలితంగా రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకూ ట్రాఫిక్ నిలిచిపోయింది. యూసుఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకున్నాయి. కాగా, జిహెచ్ఎంసి పరిధిలో రాత్రి వరకూ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హై-టె-క్ సిటీ-, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు- వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## ఒక్క కేసులోనూ ఆధారం చూపలడం లేదు

**ఖమ్మం,జూలై18( వెలుతురు):**

తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. దిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శుక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అ-టె-న్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## ఛత్తీస్‌ఘడ్ మద్యం
# కుంభకోణం కేసు

**రాయ్‌పుర్,జూలై18( వెలుతురు):**

ఛత్తీస్‌గఢ్‌లో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో ఇడి దూకుడు పెంచింది. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ గట్టి షాకిచ్చింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన కుమారుడు చైతన్య బఘేల్‌ను ఈడీ శుక్రవారం అరెస్టు చేసింది. ఉదయం బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. అనంతరం చైతన్యను కస్టడీలోకి తీసుకున్నారు. ఛత్తీసగఢ్ మద్యం కుంభకోణం తో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో చైతన్య బఘేల్ పాత్ర ఉందని అభియోగాలు వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఈడీ.. మద్యం సిండికేట్‌కు రూ.రెండు వేల కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి గతంలో బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు సంస్థ.. శుక్రవారం మరోసారి తనిఖీలు చేపట్టింది. ఈ ఉదయం దుర్గ్ జిల్లాలోని భిలాయ్ ప్రాంతంలో గల బఘేల్ నివాసానికి ఈడీ అధికారులు చేరుకున్నారు. కేసుకు సంబంధించి కొత్త ఆధారాలు లభించడంతో మాజీ సీఎం నివాసంలో సోదాలు చేపట్టారు. అయితే, ఈ సమయంలో చైతన్య బఘేల్ అధికారులకు సహకరించకపోవడంతో ఆయనను అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. శుక్రవారం ఉదయం నుంచి బఘేల్ నివాసం వద్ద పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది మోహరించారు. పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకొని ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా.. పుట్టిన రోజు నాడే చైతన్యను ఈడీ అధికారులు అరెస్టు చేయడం గమనార్హం. దీనిపై ఆయన తండ్రి భూపేశ్ స్పందించారు. 'రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు నేడు చివరి రోజు. అదానీ సంస్థ కోసం చెట్లు- కూలుస్తున్న అంశాన్ని మేం లేవనెత్తాం. వెంటనే మా ఇంటికి ఈడీని పంపించారు. నా కుమారుడి పుట్టిన రోజున మంచి బహుమతి ఇచ్చారని మాజీ సీఎం మండిపడ్డారు.

## పదేళ్లుగా మా బావను
# వెంటాడుతున్నారు

పేర్కొన్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ- ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు- సంబంధిత వర్గాలు తెలిపాయి.ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పుర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఆయనతో పాటు- నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

## జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

- సర్దార్ సర్వాయి పాపన్న సేన డిమాండ్






**హైదరాబాద్ వెలుతురు జూలై 18:**
2023 కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఎందుకింత ఆలస్యం . లేదంటే త్వరలో తెలంగాణ లో బస్సు యాత్ర చేస్తున్న పోస్టర్ రిలీజ్ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మాజీ ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సర్దార్ పాపన్న సినీ హీరో జైహింద్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, ఐలి వెంకన్న గౌడ్, ఎలిగంటి విజయ్ గౌడ్, ముద్ద గోని రామ్మోహన్ గౌడ్, పటేల్ వెంకటేష్, దేశం మహేష్ గౌడ్, లింగస్వామి గౌడ్ నవ సంఘర్షణ సమితి, మేకపోతుల నరేంద్ర గౌడ్, నితీష్ బాబు, యాదగిరి గౌడ్, జై గౌడ సేన జాతీయ అధ్యక్షుడు ఏడుకొండలు గౌడ్. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ గౌడ సంఘాలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న సేన రాష్ట్ర అధ్యక్షుడు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ పోస్టర్ రిలీజ్ కార్యక్రమం నిర్వహించారు. త్వరలో కార్యచరణ తేదీని ప్రకటిస్తాము.



హన్మకొండలోని కాకతీయ జూలాజికల్ పార్క్ లో నిర్మించిన టైగర్ ఎన్ క్లోజర్ నందు, నెహ్రూ జూలాజికల్ పార్క్ హైదరాబాద్ నుండి తీసుకువచ్చిన తెల్లపులిని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రజల సందర్శనార్థం ఎంక్లోజర్ లోకి విడుదల చేయడం జరిగింది.
అలాగే జూలోని జంతువుల సమాచారం తెలుసుకొనుటకు ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్స్, చాట్ బాట్ మరియు వన మహోత్సవం కార్యక్రమాలను ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గారు మాట్లాడుతూ... జూలోని జంతువులను దత్తత తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, జూ పార్కును మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరారు.

**హన్మకొండ వెలుతురు జూలై 18:**

## కల్లును నిషేధించాలని చూస్తే మద్య నిషేధ ఉద్యమం చేపడతాం

- **కల్తీ పేరుతో గౌడల పొట్ట కొడతారా**
- **కల్తీకి మేము వ్యతిరేకం, కల్తీ చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలి..**



**హైదరాబాద్ వెలుతురు జూలై 18:**
కల్లును నిషేధించాలని చూస్తే మద్య నిషేధ ఉద్యమం చేపడతాం, కల్తీ పేరుతో గౌడల పొట్ట కొడతారా, కల్తీకి మేము వ్యతిరేకం, కల్తీ చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలి, వృత్తిని కాపాడుతామని కల్లు దుకాణాలు బందు చేస్తారా శుక్రవారం సోమాజిగూడా ప్రెస్ క్లబ్ లో మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్,బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్ దుర్గయ్య గౌడ్,కల్లుగీత వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆయిలి వెంకన్న గౌడ్,గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లకట్టే విజయ్ కుమార్ గౌడ్, జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్ గౌడ్ , గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, పంజాల జైహింద్ గౌడ్,రామ్ మోహన్ గౌడ్ , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, వెంకన్న గౌడ్ పంజాల శ్రవణ్ గౌడ్ తదితర ముఖ్య నేతలు పాల్గొని మాట్లాడం జరిగింది,

## సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు

- **పాల్గొని పూజలుచేసిన కమిషనర్ తదితరులు**

**హైదరాబాద్,జులై18( వెలుతురు):**
మాసబ్ ట్యాంక్ సమాచార పౌర సంబంధాల శాఖ సమాచార భవన్ లో బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపులు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సమాచార భవన్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో బోనాల సంబరాలు జరిగాయి. సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్.ప్రియాంక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో సమాచార శాఖ సంచాలకులు ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సమాచార శాఖ మాజీ డైరెక్టర్ సుభాష్ గౌడ్, రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, జి.ప్రసాద్ రావు, కె.వి.సురేష్, జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు ప్రణీత్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, హేమ, అనిల్, జితేందర్ , దుర్గప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

### రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

- మంత్రి పొన్నం ప్రభాకర్

**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నూతన రేషన్ కార్డులు, వివోఏలకు స్టీల్ బ్యాంకు కిట్ల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ వెలుతురు జూలై 18:**
నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను







అమలు చేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని శ్రీ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు, వివోఏలకు స్టీల్ బ్యాంక్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పర్యావరణానికి, మానవాళికి ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరంగా మారిందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో స్టీల్ బ్యాంకు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించామని అన్నారు. మహిళా సంఘాలు స్టీల్ బ్యాంకు బాధ్యతలను నిర్వర్తిస్తారని, గ్రామాలలో స్టీల్ బ్యాంక్ నిర్వహణకు వారే బాధ్యులని పేర్కొన్నారు. గ్రామాలలో ఏ కార్యము జరిగిన వీటిని వినియోగించుకునేలా వివోఏలు కృషి చేయాలన్నారు. మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్న కాలుష్యాల్లో ప్లాస్టిక్ ఒకటని, ప్లాస్టిక్ వాడకంతో ఆరోగ్యానికి హానికరంగా, విషంగా మారుతుందన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా అందరూ కూడా స్టీల్ వస్తువులనే వినియోగించాలని సూచించారు. ఫంక్షన్స్ లో ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో స్టీల్ లేదంటే మోదుగు ఆకు విస్తర్లను వాడాలన్నారు. ప్లాస్టిక్ ను వాడొద్దు అని కోరారు. నియోజకవర్గంలో 340 హోటల్స్ ఉండగా వాటికి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉన్న 49 హోటళ్లకు 100 స్టీల్ ప్లేట్లు, గ్లాసుల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని తన తండ్రి పేరిట స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసి వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గత పదేళ్లలో పేదలకు ఇల్లు రాలేదని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అర్హుల జాబితాను రూపొందించి ఇస్తే తాను వారికి ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా 400 నుంచి 600 స్క్వేర్ ఫీట్ల వరకే ఇల్లు నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎక్కువ విస్తీర్ణం లో ఇల్లు కట్టుకొని ఇబ్బందులు పడొద్దని కోరారు. రాష్ట్రంలో కొత్త రేషన్



కార్డులు ఇస్తున్నామని, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమచేసినట్లు తెలిపారు. నివాస గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. మహిళా సంఘాల పేర్లతో బస్సులు ఇవ్వనున్నామని, వాటికీ ఓనర్లుగా మహిళా సంఘాలనే చేయబోతున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. నిధులు లేకున్నా ప్రజా సంక్షేమ పట్ల చిత్తశుద్ధితో పథకాలను అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. భీమదేవరపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తన తండ్రి గారి పేరిట స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక రోగాల బారిన పడతారని, వివోఏలకు స్టీల్ బ్యాంకు ద్వారా స్టిల్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు, మహిళలకు స్టీల్ బ్యాంక్ కిట్లను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పంపిణీ చేశారు. అంతకుముందు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తకొండ లోని శ్రీ



వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నారాయణగిరి నుండి కొత్తకొండ వరకు రోడ్డు విస్తరణ పనులను ఎర్రబెల్లి గ్రామం వద్ద నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ములుకనూరులోని రైతు వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి ప్రారంభించారు. ఇక్కడ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మొక్కలు నాటారు. తెలంగాణ మోడల్ స్కూల్ ను మంత్రి, కలెక్టర్ లు సందర్శించి ఇక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతుల కల్పనకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ముల్కనూరు నుండి కొత్తపల్లి వరకు నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులను మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిఆర్డివో మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఇతర అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

- **ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం**
- **స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది**
- **బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్**

**హైదరాబాద్,జులై 18( వెలుతురు):**
హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని,చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు- స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..దూకుడుగా వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు-.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదని కమిషనర్ రంగనాథ్ అన్నారు.



# సంపాదకీయం.. భేతాళ కథల్లా బిఆర్ఎస్ అవినీతి!

కాళేశ్వరంపై కట్టుకథలు...ఫోన్ ట్యాపింగ్‌పై పిట్టకథలు...కారు రేసింగ్‌పై దబాయింపులు..అప్పులపై కాలర్ ఎగవేతలు...ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరగని అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్దతిలో బిఆర్ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి. పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి...రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంట్‌ఓ అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు..మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే...విమర్శలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి. అర్జంటుగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొందరగా ఉన్నారు. అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అపసోపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పడ్డవారికి ప్రజల ఈఛడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ది తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. కాళేశ్వరం అవినీతిలో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్జంటుగా బిఆర్ఎస్‌ను సాగనంపే ప్రక్రియలో కాంగ్రెస్‌కు ఓటేశారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది.ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని బజారున పడేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో సమాధానం చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబసభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేయాల్సిందే. అలా చేయకుంటే కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. అప్పులు తగ్గించుకునే క్రమంలో కొన్న పథకాల అమలును కూడా సమీక్షించాలి. గుదిబండ పథకాలకు పాతరేయకుంటే తెలంగాణ మరింతగా అప్పుల్లో కూరుకుపోగలదు.

## కౌలు రైతులపై వివక్ష

### - హక్కుల కోసం రైతుల ఆందోళన

**ఏలూరు,జూలై18( వెలుతురు):**

వ్యవసాయం గిట్టుబాటుకాక, ప్రైవేటు అప్పులతో రుణగ్రస్తులై విధిలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌల్దార్లను అసలు రైతులుగానే గుర్తించట్లేదు. పంటల ఉత్పత్తిలో, ఏపీలో 16 లక్షల మంది కౌలు రైతులుంటారని ప్రభుత్వమే లెక్కలేసింది. 20 లక్షలకు పైమాటేనని రైతుసంఘాలు చెబుతున్నాయి. కౌలు రైతులకు సంస్థాగత పరపతి కల్పించే విషయంలో ప్రభుత్వాల వైఫల్యం ఆనవాయితీగా వస్తుండగా కౌలు రైతులకు బ్యాంక్ రుణాలని ప్రతి ఏటా చెబుతున్నా అమలు కావడం లేదన్నారు. వ్యవసాయంలో మార్కెట్ శక్తుల ఆధిపత్యం పెరగడం, భూసంస్కరణలు జరగకపోవడం వలన ఏపీలో కౌలు రైతుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. అంచనా వేసిన మేరకైనా సర్కారు కౌలు రైతులను గుర్తించి బ్యాంకు రుణాలిప్పించిందా అంటే అదీ లేదు. కౌలు రైతులు తమ హక్కుల కోసం దశాబ్దాల తరబడి పోరాడుతున్నారు. తమకు కనీసం సంస్థాగత పరపతి, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నారు. ప్రభుత్వాల చిన్నచూపునకు బ్యాంకుల సహాయ నిరాకరణ తోడవడంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు పడుతున్న అగచాట్లు పడుతున్నారని కౌలురైతుల సంఘం నాయకుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు తీసుకుని వచ్చినా తమకు అండగా ఉండడం లేదన్నారు. రైతుల స్థితిగతులపై అధ్యయనం చేసిన జయతిఘోష్, కోనేరు రంగారావు కమిటీలు కౌల్దార్లకు బ్యాంక్ రుణాలిప్పించాలని సిఫారసు చేసినా పెద్దగా ఫలితం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కౌల్దార్లకు రుణ అర్హత కార్డు జారీకి చట్టం తెచ్చింది. భూయజమానితో సంబంధం లేకుండా రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. నేటికీ గ్రామాల్లో భూస్వాములు, పెత్తందార్ల ఆధిపత్యం కొనసాగుతున్నందున కౌల్దార్లుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదలకు కార్డులు రావట్లేదన్నారు. బ్యాంకులు కౌలు రైతుల రుణాలే ఎన్‌పిఏలుగా పేర్కొంటే ప్రభుత్వం కూడా దానిని అంగీకరించడం సరికాదని శ్రీనివాస్ అన్నారు. రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెట్టింది. వడ్డీ మాఫీ, వడ్డీ రాయితీ పథకాల గురించి చెప్పనవసరం లేదు. ఎల్‌ఇసి లేని వారికి సాగు ధృవీకరణ పత్రాలన్నా పెద్దగా ఉపయోగం లేదు.

## గ్రామాల్లో మొదలైన స్థానిక సౌస్థల రాజకీయ అలజడి

**నర్సంపేట, జూలై18( వెలుతురు):**

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సౌస్థల షెడ్యూల్ వెలుపరుచునున్న నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ అలజడి మొదలైంది.పార్టీల వారీగా కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు.మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తు,మెజారిటీగా స్థానాలు కైవసం చేసునుకునేందుకు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఒకరిపై ఒక్కరు విమర్శలు చేసుకుంటున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 31జెడ్ పి లు,556 జెడ్ పి టి సి స్థానాలు,556 ఎం పి పి స్థానాలు,5773 ఎం పి టి సి స్థానాలు,12778 గ్రామపంచాయతీలు,112694 వార్డు సభ్యుల స్థానాలు ఖరారు చేయగా అందులో వరంగల్ జిల్లాలో జిల్లా చైర్మన్ 1,జెడ్ పి టి సి లు 11,ఎం పి పి లు 11ఎం పి టి సి లు 130,జి పి లు 317,వార్డ్ లు 2754 ఉన్నాయి.జిల్లా వ్యాప్తంగా రాజకీయ సమీకరనలు ఉపందుకున్నాయి.కాంగ్రెస్,బి ఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు నూతన మండల కమిటీలను ఎన్నుకున్నారు.మండలాల వారీగా కార్యకర్తలను సమాయాత్తం చేస్తూ ఎవరికివారు పార్టీ బలోపేతం కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక సౌస్థల్లో మెజారిటీ సీట్లు సాధించాలంటే 6 గ్యారంటీల మేనిఫెస్టోతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ఇచ్చిన హామీలు అమలు కాలేదనే ప్రచారం ముందుకు తీసుకు పోవాలనే లక్ష్యంతో కార్యకర్తలకు సూచనలు ఇస్తున్నట్లు సమాచారం.అధికార కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు సాధించు కోవాలనే లక్ష్యంగా,10 సంవత్సరాలు బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండి నిరుపేద ప్రజలకు ఒక్క ఇళ్లు కట్టించ లేదనే ప్రచారం ప్రజల్లో కి తీసుకు వెళ్లడంతో పాటు రాష్ట్రాన్ని అప్పుల ఊభిలోకి తీసుకు వెళ్లిందనే ప్రచారం చేయాలని,మేనిపెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటిల్లో భాగంగా ఇందిరమ్మ ఇళు ్లు,ఉచిత కరంటు,5 వందలకు గ్యాసు,రైతులకు 5 వందల బోనస్ రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు,రాజీవ్ యువవికాసం,అమలు చేయబోయే మహాలక్ష్మి పథకాలను ప్రజల్లో కి తీసుకు పోవడంతో పాటు అర్హులైన నిరుపేదలకు ఉచిత సన్నాబియ్యం పంపిణి కార్యక్రమం జోరుగా ప్రచారం చేసి మెజారిటీ స్థానాలు సాధించు కోవాలని చూస్తున్నట్లు సమాచారం.అదేవిదంగా బిజెపి స్థానిక సౌస్థల్లో కొంత మేరకు మెజారిటి సాధించుకోవాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలనే విదంగా కార్యకర్తలకు సూచనలు ఇస్తున్నట్లు సమాచారం.వామపక్షాల విషయానికి వస్తే ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటారా స్వాతంత్రంగా పోటీకి దిగుతారా అనేది వేచి చూడాల్సిందే



## జయరాజ్ గారికి దాశరథి సాహిత్య పురస్కారం

గత మూడు సంవత్సరాల నుండి అభ్యుదయ కవిసామ్రాట్ డా. దాశరథి కృష్ణమాచార్య జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్న మేము ఈసారి శత జయంతి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా వారి జయంతి వేడుకలను ఈ నెల 20, ఆదివారం రోజున ఎల్.బి.నగర్ సమీపంలోని వాసవి శ్రీ నిలయంలో నిర్వహిస్తున్నట్లు మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక సమన్వయ కర్త నరసింహ ప్రసాద్ గొర్రెపాటి, సభ్యులు యానాల నాగిరెడ్డి, జూపూడి ఉదయ శంకర్, ఇంజమూరి రఘునందన్, అలివేలు మంగ, చావ కేశవ రావు, ఎన్.ఎస్.ఆర్.మూర్తి, తదితరులు తెలిపారు. మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక తరపున గత సంవత్సరం ప్రజా వాగ్గేయకారులు గోరటి వెంకన్నకు అందించిన "మాభూమి డా.దాశరథి ప్రజాసాహిత్య పురస్కారము" ను ఈ సంవత్సరం కవి, పాటల రచయిత, గాయకుడు జయరాజు గారికి అందించి సత్కరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య మాడభూషి శ్రీధర్, గౌరవ అతిథిగా తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమీషనర్ పి.వి.శ్రీనివాసరావు, ఆత్మీయ అతిథిగా హైద రాబాద్ జిల్లా అదనపు న్యాయమూర్తి కె. మురళీ మోహన్ తో పాటు దాశరథి కృష్ణమాచార్య తనయుడు దాశరథి లక్ష్మణ్, సంగీత దర్శకులు బల్లేపల్లి మోహన్ కూడా హాజరు కానున్నారనీ వారు తెలిపారు.

**మాభూమి, సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక**
**వాసవీ శ్రీ నిలయం, ఎల్ బి నగర్, హైద్రాబాద్**

## హామీల అమలుతో రేవంత్ సత్తా

**- పథకాలను గట్టెక్కించే యత్నం**

**- సత్తా చాటుకునే నేతగా ప్రయత్నం**

**హైదరాబాద్,జూలై18( వెలుతురు):**

ఉచిత బస్సు వచ్చింది. రుణామాఫీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు మొదలయ్యాయి. బిసిల రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ తీసుకుని వస్తున్నారు. ఇలా ఒక్కో పథకాన్ని గట్టెక్కించేందుకు అధికార కాంగ్రెస్ బలాన్ని సమీకరించుకుంటోంది. ఇచ్చిన హామీల కోసం నానా తంటాలు పడుతోంది. ఎందుకంటే కెసిఆర్ పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోయారు. వాటి వడ్డీలు మోయలేని భారంగా మారాయి. వాటిని తీర్చుకుంటూనే ముందుకు సాగాలి. సకాలంలో జీతాలు ఇవ్వాలి. సకాలంలో పెన్షన్లు ఇవ్వాలి. ఇవన్నీ ఓ విషమ పరీక్షగానే చూడాలి. అయితే ఇవన్నీ కాంగ్రెస్‌కు ఎక్కడ మంచి పేరు తెచ్చి పెడతాయో..స్థానిక ఎన్నికల్లో తమకు పరాభవం తప్పదేమో అన్న భయం ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఆవరించింది. అందుకే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని అంటున్నారు. బనకచర్లతో తెలంగాణ వట్టిపోతుందని బాధుకుంటున్నారు. ఇలా రోజుకొక డ్రామాతో బిఆర్ఎస్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని కొందరికే అందిందని, అందరికీ అమలు కాలేదని అంటున్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించి పారిపోయారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు చేయడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందలేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్ధమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్దతిలో బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసారు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డులను జారీ చేస్తున్నారు. మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు.అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్త అవసరం

**ఏలూరు, జూలై18( వెలుతురు):**

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధాన్ని నివారించకపోతే ప్రజలు వ్యాధులబారిన పడాల్సి వస్తుందన్నారు. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్‌డీలు గ్రామాల్లో పారిశుద్ధ్యంపై తగిన దృష్టి సారించాలన్నారు. అలాగే పంచాయతీ అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. డ్రైన్ల నిర్వహణపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడానికి పంచాయతీ అధికారులే కారణమన్నారు. ఆర్ అండ్ బీ,




పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖాధికారులు గుత్తేదారులతో పనులను చేయించాలన్నారు. ముఖ్యమంత్రి హామీలకు సంబంధించి ఏ పనులు పెండింగులో ఉన్నాయో తెలియజేస్తే పైఅధికారులతో తాను మాట్లాడి అనుమతులు మంజూరు చేయిస్తానని చెప్పారు.

## ఘనంగా బోనాల పండుగ ఏర్పాట్లు..

- మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి.



**మేడిపల్లి వెలుతురు జూలై 18:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ వెస్ట్ క్రాంతి కాలనీ పోచమ్మ దేవాలయంలో ఆదివారం జరిగే బోనాల పండుగ జాతరకు అన్ని ఏర్పాట్లను మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి పరిశీలించారు.గుడికి పూల అలంకరణ,లైట్స్,వాటర్,గుడికి పెయింటింగ్,సొంత నిధులతో చేయించారు.మున్సిపల్ కమీషనర్ సహకారంతో పారిశుధ్య పనులు బ్లీచింగ్,శానిటేషన్,విద్యుత్ దీపాలు గుడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి మున్సిపల్ సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలా కాలనీ అశోసియేషన్ సభ్యులు,పెద్దలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డికె అరుణకు ఘన సత్కారం



**హైదరాబాద్, వెలుతురు జూలై 18:**
ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ కన్సల్టెటివ్ కమిటీ చైర్ పర్సన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డికె అరుణను శుక్రవారం కన్సల్టెటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్ వరలక్ష్మీ, నేతి మల్లికార్జున్ శెట్టి తదితరులు ఆమెను హైదరాబాద్ హాకా భవన్ లో కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎఫ్ సీ ఐ పనితీరు, గోడౌన్ల నిర్వహణ, ధాన్యం సేకరణ, రవాణా, సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చించినట్లు డాక్టర్ ఎన్. వరలక్ష్మీ తెలిపారు.

## బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాలి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జూలై 18:**
రోజురోజుకు బీసీల పైన దాడులు మితిమీరిపోతున్నాయని ఇప్పుడిప్పుడే రాజకీయంగా,ఆర్థికంగా ఎదుగుతున్న బీసీ కుటుంబాలకు చెందిన వారిని చూసి ఓర్వలేక కొంతమంది అగ్రకులాల వారు బీసీల పైన దాడులకు పాల్పడుతున్నారని బీసీలకు రక్షణ చట్టం అత్యవసరమని బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఉస్మానియా యూనివర్సిటీలో మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న న్యూస్ ఛానల్ క్యూ న్యూస్ కార్యాలయం పై దాడి చేసి అనంతరం అతనిపై హత్య ప్రయత్నం చేశారని అది మరవక ముందే మల్కాజ్గిరి నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్ భర్త రాము యాదవ్ పై కొంతమంది దుండగులు దాడి చేసి గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బూర శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

## హౌసింగ్ సొసైటీ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు..

**- ప్రభుత్వం వెంటనే ఆ స్థలాలను సొసైటీకి కేటాయించాలి.**



**హైదరాబాద్ వెలుతురు జూలై 18:**
గచ్చిబౌలి భాగ్యనగర్ తెలంగాణ నాన్ గజిటెడ్ ఆఫీసర్ మ్యుచివల్ ఎయిడెడ్ కో - ఆపరేటివ్ హౌసింగ్ సోసైటికి తమకు కేటాయించిన స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు తమది అంటు స్థలం కబ్జాకు యత్నిస్తున్నారని ప్రభుత్వం వెంటనే ఆ స్థలాలను గత ఉత్తర్వుల మేరకు BTNGOS సొసైటీకి కేటాయించాలని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఏం. హుస్సేని ముజీబ్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు & టీఎన్జీవో కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు కొండలు రెడ్డి తదితరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు ఐఏఎస్ గారిని మరియు ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, ఐఏఎస్ గారిని కలిసి విజ్ఞప్తి చేసిన వెంటనే తప్పకుండా విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినందుకు టీఎన్జీవో సంఘం పక్షాన కృత్ఞతలు తెలియజేశారు...దాదాపు 4 వేల మంది రిటైర్ ఉద్యోగులు, సర్వీసులో ఉన్న ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని ఆ స్థలాలను వారికి కేటాయించాలని కోరడమైనది...

# లోకల్ బాడీ ఎన్నికల నినాదం తిట్లు, బూతులేనా?

బీజేపీ వార్తలకు స్పేస్ లేకుండా చేస్తున్నారు. బహుశా ఈ రెండు పార్టీలు ఈ తిట్లతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాయోమో"అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ గ్రామ పంచాయతీల అభివృద్ధిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సవాల్ విసిరారు. "నేను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలకు నేను సవాల్ చేస్తున్నా. గ్రామ పంచాయతీల్లో ఎవరివల్ల నిధులు వస్తున్నాయి? ఎవరి వల్ల పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయో చర్చకు సిద్ధమా? మీరే ఏ గ్రామమైనా ఫిక్స్ చేయండి. డేట్, టైం కూడా మీరే డిసైడ్ చేయండి. మేం అక్కడికి వస్తాం. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో, కాంగ్రెస్ 19 నెలల పాలనలో ఆ గ్రామంలో ఏ అభివృద్ధి జరిగింది? ఎన్ని నిధులు వచ్చాయి? అట్లాగే నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనలో కేంద్రం ఆ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చిందో బహిరంగంగా చర్చిద్దాం. దమ్ముంటే రెండు పార్టీలు నా సవాల్ ను స్వీకరించి చర్చకు రావాలి"అని సవాల్ విసిరారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జనగాంలో బీజేపీ జిల్లా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'వర్క్ షాప్' లో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే... ఎన్నికలు ఎప్పుడొచ్చినా పోటీ చేసి గెలిచేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు. ఎందుకంటే గ్రామాల్లో అభివృద్ధి, నిధులు ఇస్తోంది కేంద్రంలోని నరేంద్ర ప్రభుత్వమే. మేం అభివృద్ధే మంత్రంగా మేం స్థానిక సంస్థల్లో పోటీ చేయబోతున్నాం. ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్నాం. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మాత్రం ప్రజా సమస్యలను, అభివృద్ధిని పక్కనపెట్టి పరస్పర తిట్టు తిట్టుకుంటూ ఎన్నికల్లోకి వెళ్లాలని చూస్తున్నారు. ఇయాళ టీవీలో చూసిన కేసీఆర్ కొడుకు సీఎంను ఉద్దేశించి హౌలే, రా, బే, చెప్పుతో కొడతా, నీ బొంద అంటూ అడ్డగోలుగా తిడుతుంటే, కాంగ్రెస్ నేతలు బే, డ్రగ్స్, హీరోయిన్ అంటూ అదే స్థాయిలో తిడుతూ టీవీల్లో, పేపర్లలో వార్తలకెక్కుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ వార్తలకు స్పేస్ లేకుండా చేస్తున్నారు. బహుశా ఈ రెండు పార్టీలు ఈ తిట్లతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాయోమో. కానీ బీజేపీ మాత్రం అభివృద్ధే మంత్రంగా గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇస్తున్న నిధుల వివరాలను వివరిస్తూ పోటీ చేయబోతున్నాం. అందుకే నేను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు నేను సవాల్ చేస్తున్నా. గ్రామ పంచాయతీల్లో ఎవరివల్ల నిధులు వస్తున్నాయి? ఎవరి వల్ల పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయో చర్చకు సిద్ధం. మీరే ఏ గ్రామమైనా ఫిక్స్ చేయండి. డేట్, టైం కూడా మీరే డిసైడ్ చేయండి. మేం వస్తాం. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో, కాంగ్రెస్ 19 నెలల పాలనలో ఆ గ్రామంలో ఏ అభివృద్ధి జరిగింది? ఎన్ని నిధులు ఇచ్చారు? అట్లాగే నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనలో కేంద్రం ఆ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చిందో బహిరంగ చర్చకు సిద్ధమా? దమ్ముంటే రెండు పార్టీలు నా సవాల్ ను స్వీకరించి చర్చకు రావాలి. అంతే తప్ప ప్రజలకు అవసరం లేని నానా బూతులు తిట్టుకుంటే ఒరిగేదేముంది?

10 ఏళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ సర్వనాశనమైంది. ప్రజలు ఇంకా బీఆర్ఎస్ ను తిడుతున్నారు. 6 గ్యారంటీల పేరుతో 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 19 నెలల పాలనలో హామీల అమలులో ఘోరంగా విఫలమైంది. అతి తక్కువ కాలంలో ప్రజల ఆదరణను కోల్పోయిన ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ. అందుకే ప్రజలు నిలదీస్తున్నారు. మహిళలకు నెల నెలా రూ.2500లు ఇస్తానన్న హామీ ఏమైంది? తులం బంగారం, స్కూటీ ఏమైంది? రూ.4వేల నిరుద్యోగ భృతి ఏమైంది? వృద్ధులకు రూ.4 వేల ఆసరా పెన్షన్ హామీ ఏమైంది? 2 లక్షల ఉద్యోగాలు ఏమైనయ్? ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగాలకు అమలు చేస్తానన్న పీఆర్సీ ఏమైంది?... ప్రజలు ఎక్కడికి వెళ్లినా ఇవే అడుగుతున్నా.

స్థానిక సంస్థల ఎన్నికల్లో మా బ్రాండ్ అంబాసిడర్లు మాజీ సర్పంచులే. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో పనులు చేసి బిల్లులు రాక అప్పులపాలై బిచ్చమెత్తుకుంటున్నరు. ఆత్మహత్యలపాలవుతున్నారు. వాళ్లంతా ఈరోజు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆయా మాజీ సర్పంచులు సొంత పనులు చేసుకోలేదు. గ్రామాల్లో అభివృద్ధి పనులకే సొంత డబ్బులు ఖర్చు చేశారు. గ్రామాల్లో జరిగే అంతో ఇంతో అభివృద్ధి జరుగుతుందంటే కేంద్రం ఇస్తున్న నిధులతోనే సాధ్యమైతోంది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సిబ్బందికి కూడా జీతాలివ్వలేని దుస్థితిలో ఉంది. తట్టెడు మొరం తీయలేని పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో పాలన పూర్తిగా కుంటుపడిపోయి అనాథలా మారింది. బీఆర్ఎస్ ను మించిన దరిద్రపు పాలన కాంగ్రెస్ కొనసాగిస్తోంది.

అందుకే స్థానిక సంస్థల్లో బీజేపీని గెలిపిస్తేనే కేంద్ర నిధులు సక్రమంగా వస్తాయని, గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. అంతా బీజేపీవైపు చూస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు బీజేపీదే.

తెలంగాణ ప్రజల దశాబ్దాల నాటి కల కాజీపేట రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్. ఈ కలను నరేంద్ర మోదీ ప్రభుత్వం సాకారం చేయబోతోంది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారు రేపు కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (కోచ్ ఫ్యాక్టరీ) పనులను పర్యవేక్షించడానికి తెలంగాణకు వస్తున్నారు. 521 కోట్ల రూపాయలతో వ్యయంతో 'కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' నిర్మాణం మొదలైంది. ఇది తెలంగాణలో రైలు కోచ్‌ల తయారీకి పెద్ద బేస్‌గా మారనుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావుతో కలిసి అశ్వినీ వైష్ణవ్ గారు సికింద్రాబాద్ నుంచి రైలులో కాజీపేటకు వస్తున్నారు. ఈ మల్టీ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ద్వారా కోచ్ తయారీ రంగంలో తెలంగాణ దేశానికి కేంద్రంగా మారబోతుంది. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వల్ల స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలకు పరిశ్రమల రాకను ఇది ఊతమిస్తుంది. ఇది తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఇచ్చే మరో అభివృద్ధి కానుక. వాస్తవానికి ఈ ఫ్యాక్టరీని కేంద్రం 2014లోనే ప్రకటించింది. కానీ BRS ప్రభుత్వం భూములు ఇవ్వకుండా నాలుగేళ్లు ఆలస్యం చేసింది. కేంద్రం నిధులు ఇచ్చినా గత ప్రభుత్వం అనుమతులు ఇవ్వకుండా అభివృద్ధికి అడ్డుపడింది. ఇప్పటికైనా పనులు మొదలయ్యాయి. 2026 మార్చి నుంచి పూర్తి స్థాయిలో ఉత్పత్తి ప్రారంభం కాబోతోంది. మొదట 600 కోచ్‌లు, తర్వాత ఏడాదికి 2,400 కోచ్‌ల నిర్మాణం లక్ష్యంగా పనులు కొనసాగుతాయి. ఈ ఫ్యాక్టరీ ద్వారా వేలాది శాశ్వత, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలు లభించనున్నాయి. వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి జిల్లాల్లో చిన్న పరిశ్రమలకు ఇది మూలాధారం కానుంది. పరిసర ప్రాంతాల్లో హోటళ్లు, ట్రాన్స్‌పోర్ట్, మెటీరియల్ స్ప్లయ్, స్కిల్ ట్రైనింగ్, మార్కెట్లు ఎదుగుతాయి. ఇది కేవలం ఫ్యాక్టరీ కాదు.. ఇది ఒక నూతన ఆర్థిక దిశకు మూలం. కాజీపేట ఫ్యాక్టరీ మోదీ అభివృద్ధి శైలికి బ్రాండ్ అంబాసిడర్.. కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే. కాళేశ్వరం, డ్రగ్స్, విద్యుత్ కొనుగోళ్లు, ఫాంహౌజ్, ఫార్ములా ఈరేస్, చేపల, గొర్రెల స్కాంలు జరిగాయని, ఆధారాలున్నాయని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. ఎందుకంటే రెండు పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం నడుస్తోంది. మీరు 6 గ్యారంటీలపై మీరు నిలదీయొద్దు. బీఆర్ఎస్ స్కాంల విషయంలో కేసీఆర్ కుటుంబాన్ని మేం అరెస్ట్ చేయబోమంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉంది. అందుకే నువ్వు తిట్టినట్లు చేయ్. నేను ఏడ్చినట్లు చేస్తానన్నట్లుగా రెండు పార్టీలు డ్రామాలాడుతున్నాయి. బనకచర్ల విషయంలో రెండు పార్టీలు డ్రామాలాడుతున్నాయి. బనకచర్లపై తెలంగాణ ఉద్యమాన్ని స్టార్ట్ చేస్తామని బీఆర్ఎస్ డ్రామాలాడుతుంటే, కేంద్రం నిర్వహించిన మీటింగ్ లో బనకచర్ల ప్రస్తావనే లేదని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. కేంద్రం ఒకవైపు తెలంగాణకు అన్యాయం జరగనీయబోమని, అన్ని అంశాలపై కమిటీ వేస్తున్నట్లు ప్రకటించింది. అయినా తెలంగాణ సెంటిమెంట్ తో బీఆర్ఎస్ రెచ్చగొట్టాలని చూస్తోంది. బనకచర్లపై సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలాడుతున్నారు. ఈ రెండు పార్టీల డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ దుర్మార్గాలపై అనేక పోరాటాలు చేసిన బీజేపీ కార్యకర్తలు లాఠీదెబ్బలు తిన్నరు. రక్తం చిందించారు. జైలుకు వెళ్లారు. రాష్ట్ర అధ్యక్షుడి నుండి పోలింగ్ బూత్ కార్యకర్త దాకా ప్రజల కోసం ఉద్యమించి దెబ్బలు తిన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా ఆత్మసాక్షిగా ఓటేయాలని కోరుతున్నా. ఇరు రాష్ట్రాల సీఎంలు వాళ్ల సొంత ఎజెండాలను తీసుకుని కేంద్రం వద్దకు వెళ్లారు. అందుకే ఆ ఎజెండాలోని అంశాలపై కేంద్రం నిపుణులతో కమిటీని నియమించింది. కిషన్ రెడ్డి ఫోన్ ను కూడా ట్యాప్ చేశారు. ఆయనెట్లా కేసీఆర్ ను కాపాడతారు? కేసీఆర్ లాంటి ఛండాలమైన వ్యక్తిని నేనెక్కడా చూడలేదు. భార్యాభర్తలు బెడ్రూంలో మాట్లాడుకునే మాటలను కూడా ట్యాప్ చేశారు. నా ఫోన్ ను, నా పీఏ, పీఆర్వో, డ్రైవర్ ఫోన్లను ట్యాప్ చేశారు. ఆఖరికి ఇంట్లో పనిచేసే వాళ్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. సిగ్గు లేకుండా ఇంకా సమర్ధించుకుంటున్నారు. నాకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా అనుమానం వస్తోంది. వాళ్లు కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

నవోదయ, సైనిక స్కూళ్లు, కేంద్రీయ, ఏకలవ్య స్కూళ్ల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి కచ్చితంగా ప్రతిపాదనలు పంపాలి. ఆ ప్రతిపాదనలను పరిశీలించిన తరువాతే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందే తప్ప నేరుగా కేంద్రమే ఆయా పాఠశాలలను ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేసే అవకాశమే లేదు. జనగాంలో ప్రభుత్వ ఇండ్లను కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు 60:40 శాతం చొప్పున పంచుకుంటున్నారట కదా? పేదలకు పూర్తిగా అన్యాయం చేస్తున్నరు. ఆఖరుకు జర్నలిస్టులకు కూడా ఇండ్లు ఇస్తామని ఆశ చూపుతున్నారు. బీఆర్ఎస్ కట్టిన డబుల్ బెడ్రూం ఇండ్లు శిథిలావస్థకు చేరి కూలిపోయే దశలో ఉన్నాయి. పశువులకు అడ్డాగా మారినయ్. కాంగ్రెస్ రెండేళ్లు కావొస్తున్నా ఇప్పటిదాకా ఇండ్లు కట్టకుండా కాంగ్రెస్ మోసం చేస్తోంది.దబీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీజేపీ స్టాండ్ వెరీ క్లియర్. పూర్తిగా బీసీ బిడ్డలకే 42 శాతం రిజర్వేషన్లకే అందించాలి. ఆ పనిచేస్తే కేంద్రాన్ని ఒప్పించి బిల్లును ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటాం. కానీ కాంగ్రెస్ ఏం చేస్తోంది... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెబుతూ... అందులో 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తోంది. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లవల్ల ముస్లింలు లబ్ది పొందుతున్నారు. ఇంకా 10 శాతం రిజర్వేషన్లు వాళ్లకు కల్పిస్తే ఈ రాష్ట్రంలోని ముస్లింలందరికీ నూటికి నూరు శాతం రిజర్వేషన్లు అందుతాయి. బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. 51 శాతం జనాభా ఉన్న బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలవుతాయి. అందులోనూ ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లను బీసీలకు అందిస్తోంది కదా? మరి కాంగ్రెస్ ఒరగబెట్టిందేమిటి? అందుకే బీసీ జాబితాలో ముస్లింలు చేర్చితే ఒప్పుకునే ప్రసక్తే లేదు. గతంలో వైఎస్ హయాంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంవల్ల జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీ స్థానాల్లోనూ ముస్లింలు పోటీ చేసి బీసీలను దెబ్బతీశారు. ఇప్పుడు 10 శాతం రిజర్వేషన్లు ఆ వర్గానికి అమలు చేస్తే రాష్ట్రంలో బీసీల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. అందుకే బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి ముస్లింలను తొలగించాల్సిందే. బీసీలకే పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాల్సిందే. లేకుంటే బీజేపీ పక్షాన ఉద్యమిస్తాం.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలలు ఇవ్వాలి

### కొల్లోజు జంగాఛారి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు



**మంచాల వెలుతురు 18 జులై :**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొల్లోజు జంగాఛారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో మాట్లాడుతూ అర్హులైన ప్రతి పెద వాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం ఇంటి స్థలం కూడా లేని పెద వారికి ఖాళీ స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లుమంజూరు చేయిస్తాం అని గొప్పలు చెప్పిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎ ఒక్కరికీ ఇంటి స్థలం కూడా లేని పెద ప్రజలకు ఇంటిస్థలం పంపిణీ చేయలేదు అన్నారు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో కూడా పెద్ద గ్రామాలకు యాభై ఇండ్లు చిన్న గ్రామలకు పది నుండి ఇరవై ఇండ్లు మంజూరు అయితేఅందులో కూడా కాంగ్రెస్ పార్టీనాయకులు చెప్పిన వారికి ఇందిరమ్మ ఇండ్లుమంజూరు అయ్యాయి అధిక శాతం ఇండ్లు కాంగ్రెస్ పార్టీనాయకులకే అంతస్తులు ఉన్నవారికె మంజూరు చేశారు నిజమైన అర్హులైన వారికి ఇందిరమ్మఇండ్లు మంజూరు కాలేదు అన్నారు, ప్రభుత్వ అమలుచేస్తున్న ప్రతిసంక్షేమ పథకలు కాంగ్రెస్ పార్టీనాయకులు చెప్పినవారికె అమలు అవుతున్నాయి అన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రప్రభత్వం స్పందించి రాజకీయాలకు అతీతంగా అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి ఇంటిస్థలం కూడా లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇంటి స్థలం పంపిణీ చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో ఆందోళన చేస్తాం అన్నారు

## మల్నాడ్ కేసులో యజమానులకు చుక్కెదురు

**- మూడు పబ్బసులపై ఈగిల్ టీమ్ కేసు**

**హైదరాబాద్,జులై 18( వెలుతురు):**
మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో పబ్ యజమానులకు చుక్కెదురైంది. ఈగల్ టీమ్ మూడు పబ్బుల యజమానులపైన కేసులు నమోదు చేసింది. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమాలతో సంబంధాలు ఉన్నట్లు- తెలిసింది. మూడు పబ్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీం గుర్తించింది. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రత్యేక ఏర్పాటు- చేసినట్లు బట్టబయలైంది. దీంతో వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానుల పైన కేసు నమోదు చేశారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు- సూర్య పేరొన్నాడు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృద్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టి ఎఫ్ఐఆర్ నమోదైంది. తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ని కొట్టివేయాలని పబ్ యజమానులు హైకోర్టుకు వెళ్లారు. ఈ అభ్యర్థనను కోర్టు కొట్టివేసింది..


## ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం నలుగురు మృతి

**అదిబట్ల వెలుతురు జులై 18 క్రైమ్ న్యూస్:**





ఇబ్రహీంపట్నం అదిబట్ల మున్సిపాలిటీ బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోరరోడ్డు ప్రమాదం నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన బొంగుళూరు ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం రోజున ఉదయం 3గంటల సమయంలో ప్రమాదం జరిగింది వివరాల్లోకి వెళితే యాదాద్రి నుంచి పెద్ద అంబర్ పెట్ ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా బొంగులూరు వెళ్తున్న బెలోనో కారు అదిభట్లకు రాగానే అదుపుతప్పి ఎదురుగా ఉన్న లారీని వెనక నుంచి బలంగా డీ కొట్టింది ఈ దుర్ఘటనలో కారు నుజ్జు నుజ్జు కాగా అందులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు మరో వ్యక్తికి త్రీవగాయాలు అయ్యాయి మృతి చెందిన వారు వరంగల్ జిల్లా మాసం పల్లితండాకు చెందిన మాలోతుచందు(29), మొయినబాద్ మండలం ఏన్కపల్లికి చెందిన



కావాలి బాల్ రాజ్ (40), మహబూబాబాద్ కు చెందిన జనార్ధన్ (45) మరొక్కరు ఉన్నారు, ఔటర్ రింగ్ రోడ్డు పెట్రోలింగ్ టిం సమాచారం మేరకు సమాచారం తెలుసుకున్న అదిభట్ల పోలీసులు సంఘటన జరిగిన స్థలానికి చేరుకుని కారు లోనుంచి మృత దేహాలను వెలికి తీసి పోస్ట్ మార్టం కోసం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు అదే విధంగా గాయపడిన మరో వ్యక్తిని వైద్యం కోసం ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు, మృత దేహాలకు పోస్ట్ మార్టం చేయటం ఆలస్యం కావటంలో మహబూబాబాద్ మాజీ ఎంపి మాలోతు కవిత ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు, పోస్ట్ మార్టం చేయటానికి వైద్యులు అందుబాటులో లేరు అని ప్రభుత్వం తీరు పై కవిత మండిపడ్డారు, పోస్ట్ మార్టం చేయటానికి వైద్యులు ఎవ్వరూ అందుబాటులో లేరు అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన కవిత వెంటనే శుక్రవారం రోజున డ్యూటీలో ఉన్న వైద్యులను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు

# నిధులు మావి... జల్సాలు మీవా?

- బీజేపీకి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కోరండి
- జనగాం బీజేపీ కార్యకర్తల 'వర్క్ షాప్' లో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యాచరణపై దిశానిర్దేశం






**జనగామ వెలుతురు జూలై 18:**
రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇస్తున్న నిధులను గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్ట్ చేస్తూ గ్రామాల్లో అభివృద్ధిని కుంటు పడేశాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. ఇదే అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందులో బలంగా "నిధులు మావి.. జల్సాలు మీవా?"అనే నినాదంతో జనగాం జిల్లాలో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అవకాశమిచ్చారు. ఈసారి ఒక్క ఛాన్స్ బీజేపీకి ఇవ్వండి" అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యాచరణలో భాగంగా జనగాంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ నాయకులతో నిర్వహించిన 'వర్క్ షాప్'లో బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాలు, మండలాల పరిధిలో విస్తృతంగా పర్యటించడంతోపాటు స్థానిక ప్రజల మనసులో నిలిచేలా గొప్ప గొప్ప పనులు చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళనలు చేపట్టాలని సూచించారు. నిత్యం ప్రజలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకోవాలని చెప్పారు.



# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ లోకి పట్టణవాసులు

- తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రచ్చ యాదగిరి. రామన్నపేట



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 18**
చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ లోకి రామన్నపేట పట్టణానికి చెందిన రామన్నపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి ని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా, బూరుగు వెంకటేశం ను రాష్ట్ర కమిటీ సలహా మండలి సభ్యులుగా నియమిస్తూ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ చేనేత వృత్తిదారులు,ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి నివేదిక రాష్ట్ర కమిటీకి అందజేస్తామన్నారు. రాష్ట్రంలో ఏ వృత్తిదారులకు లేనివిధంగా చేనేత వృత్తిదారులకే జియో టాగ్ విధానం అమలు చేయడం సరికాదని, చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరికి జియో ట్యాగ్ నెంబర్ ఇవ్వాలని, వారు ప్రభుత్వాన్ని కోరారు. వృత్తి పరిరక్షణతో పాటు పద్మశాలీయుల శ్రేయస్ కోసం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. నియామకానికి కృషిచేసిన అధ్యక్షులు రాపోలు వీర మోహన్, ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, కోశాధికారి జెల్ల రఘు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ, మండల పద్మశాలి సంఘం నాయకులు, వృత్తిదారులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎంపీడీవో రాములు కు సన్మానం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 18**
పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రామన్నపేట ఎంపీడీవోగా రాములు బాధ్యతలు, స్వీకరించినందుకు, సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్. మాజీ ఉపసర్పంచ్ కోనూర్ కృష్ణ, కోట సుధాకర్, గురుకు శివ, బొడ్డు సాలయ్య, బొడ్డు శంకరయ్య, కొమ్ము శేఖర్, మీర్జా అసలం, బేగ్ లవణం, సాయి, మహమ్మద్ కరీం, పోలగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 18**
పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ గా నాగరాజు బాధ్యతలు స్వీకరించినందుకు సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ కోనూర్ కృష్ణ, కోట సుధాకర్, గురుకు శివ, బొడ్డు సాలయ్య, బొడ్డు శంకరయ్య, కొమ్ము శేఖర్, మీర్జా అసలం, బేగ్ లవణం, సాయి, మహమ్మద్ కరీం, పోలగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పాడ తీరప్రాంత కోతకు పరిష్కారం

- కేంద్రం సానుకూలంగా ఉందని పవన్ ఆశాభావం

**కాకినాడ,జులై 18( వెలుతురు):**
కాకినాడ జిల్లా ఉప్పాడలో తీరప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దీని కోసం ఇప్పటికే కేంద్ర హోంశాఖకు సీఎం ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో రక్షణ నిర్మాణాల విషయాన్ని ఎన్డీఆర్ఎఫ్ పరిశీలిస్తోందన్నారు. కాకినాడ ప్రజల ఆకాంక్షలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా గుర్తిస్తారని విశ్వసిస్తున్నా. ఏటా కోత వల్ల 12 మీటర్ల వరకు నష్టం వాటిల్లుతోంది. తీరప్రాంత గ్రామాలు, మత్స్యకారుల ఇళ్లు తీవ్రంగా ప్రభావితమయ్యాయని పవన్ పేర్కొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ



**యాదగిరిగుట్ట వెలుతురు జూలై 18:**
యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కైరం కొండ ఉషారాణి అనిల్ కుమార్ దంపతులు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా యాదగిరిగుట్ట దేవస్థానం చెందిన సంస్కృత విద్యాపీఠంలోని సుమారు 75 మంది విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను అందజేశారు ప్రతి సంవత్సరం వారు ఈ విధంగా సంస్కృత విద్యాపీఠం విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేస్తున్నారు ఒక్కొక్క విద్యార్థికి రెండు నోట్ బుక్స్ చొప్పున మొత్తం 75 మంది విద్యార్థులకు ఉచితంగా ఈ నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా కైరం కొండ ఉషారాణి అనిల్ కుమార్ దంపతులు మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉంటూ వారికి తమకు తోచిన విధంగా సహాయం చేస్తున్నామని అన్నారు ప్రతి సంవత్సరం సంస్కృత విద్యాపీఠం విద్యార్థులకు ఈ విధంగా నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు అనంతరం దేవ స్థానం సంస్కృత విద్యాపీఠం ప్రధానోపాధ్యాయురాలు ఎస్ జానకమ్మ మాట్లాడుతూ యాదగిరి గుట్టకు చెందిన కైరం కొండ ఉషారాణి అనిల్ కుమార్ దంపతులు ఈ విధంగా ప్రతి సంవత్సరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు ఈ విధంగా విద్యార్థులకు సహకారం అందిస్తూ వారిలో ఉత్సాహాన్ని పెంపొందిస్తే వారు మరింతగా రాణించే అవకాశం ఉంటుందని అన్నారు దాతలు ఉషారాణి అనిల్ కుమార్ దంపతులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు విద్యలో చేయూతనివ్వాలని ఆమె ఆకాంక్షించారు కార్యక్రమంలో సంస్కృత విద్యాపీఠం ఉపాధ్యాయులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా సంస్కృత విద్యాపీఠం విద్యార్థులు తమకు నోటుబుక్కు అందజేసిన కైరం కొండ ఉషారాణి అనిల్ కుమార్ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మునుగోడు,జూలై 18 (వెలుతురు):**
మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి,కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని ఉమ్మడి నల్లగొండ జిల్లాను సమర్థవంతమైన తన నాయకత్వంలో జగదీశ్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించి మరింతగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి పాటుపడే విధంగా భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మునుగోడు మండల ప్రజల తరపున జగదీశ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్,మండల సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్ యాదవ్,నాయకులు పోలగోని సైదులు గౌడ్, మారగోని అంజయ్య గౌడ్,మేకల శ్రీనివాస్ రెడ్డి, పూల వెంకటేశం,జంగిలి సాంబయ్య,ఐతగోని విజయ్,ఎడవెల్లి సురేష్,బోయపర్తి సురేందర్,బండారు శ్రీనివాస్,దోటి కరుణాకర్, వరంగంటి శంకర్,శరత్ బాబు,బాలరాజు,ఐతగోని శేఖర్,జలంధర్,పందుల సురేష్,పందుల రాజేష్, శ్రీశైలం,పర్వతం,లింగస్వామి,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు తనిఖీలు

- సరైన పత్రాలు లేక పోవడం వల్ల పలు వాహనాలు సీజ్ చేయడం జరిగింది.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 18**



రాచకొండ సి పి జి.సుధీర్ బాబు ఆదేశాను సారం ఈ రోజు అనగా తేది 18.07.2025 సాయంత్రం అందజ 05.30 గంటల సమయంలో రామన్నపేట గ్రామా శివారులో గరిక సత్యనారాయణ ఫంక్షన్ హాల్ దగ్గర నాక బంది నిర్వహించగా, సరి అయిన పత్రాలు మరియు నెంబర్ ప్లేట్ లేని 10 మోటార్ సైకిల్ ని సిజ్ చేయడం జరిగింది. ఇట్టి నాక బంది కార్యక్రమం లో రామన్నపేట్ సిఐ ఎన్. వెంకటేశ్వర్లు మరియు రామన్నపేట ఎస్సై డి. నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు. మరియు రామన్నపేట సీఐ ఎన్ వెంకటేశ్వర్లు సరి అయిన పత్రాలు లేకుండా మరియు నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో బయట తిరగవద్దని, లేని ఎడల చట్ట ప్రకారం చర్యలు తిసుకోనబడునని సూచించారు.

## నాగార్జున స్కూల్ లో మ్యాథ్స్ ల్యాబ్ ప్రారంభించిన ఎంఈఓ గవ్వ జ్యోతి



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 18**
మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ ను ఎంఈఓ గవ్వ జ్యోతి సందర్శించారు. పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యానందిచడంలో భాగంగా ఏర్పాటు చేసినా మ్యాథ్స్ ల్యాబ్ ప్రారంరంభించి ఏర్పాటు చేసినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. విదార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని క్రమశిక్షణతో వాటిని సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ,అనంత రెడ్డి,నాగార్జున స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు.ఎన్ ,ప్రిన్సిపాల్ శ్రీమతి రేణుక.ఎన్ ఉపాధ్యాయులు అక్రం,సంధ్య ,చందన స్వప్న,మనీషా,జయలక్ష్మి,విజయశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ?

## సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

- కట్ట లింగస్వామి, మిర్యాల భరత్.

**మునుగోడు,జూలై 18 (వెలుతురు):**



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్, లోన్ యాప్ లను అరికట్టాలని,రాజీవ్ వికాస్ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 24 నకిరేకల్ లో ప్రారంభమై ఆగస్టు 2న మిర్యాలగూడ వరకు జరిగే యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు కట్ట లింగస్వామి,మిర్యాల భరత్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో యువ చైతన్య సైకిల్ యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ యువతి యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ దేశంలోనే అతిపెద్ద యువజన సంఘంగా ఏర్పడిందన్నారు. సమాజంలో నేడు యువతను పట్టి పీడిస్తు బానిసలుగా చేస్తున్న గంజాయి, డ్రగ్స్,ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను అరికట్టి యువతను చైతన్య పరచడానికి సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా అనేక చోట్ల అవగాహన కార్యక్రమాలు ర్యాలీలు నిర్వహించామన్నారు. దేశంలో యువత నేడు పలు రకాల వ్యసనాలకు బానిసలు అవుతూ, సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారని,యువతలో మార్పు తీసుకువచ్చే ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు,యువతీ యువకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి నరేష్,మండల ఉపాధ్యక్షులు యాట శ్రీకాంత్,మండల కమిటీ సభ్యులు కంభంపాటి రవి,కర్నాటి స్వామి, ప్రభాస్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి సిఎంను చేసే దమ్ముందా

- అలా చేస్తే..నేనూ రాజీనామా చేస్తా
- సిఎం రేవంత్‌కు బిజెపి అధ్యక్షుడు రామ్ సవాల్



**మెదక్,జులై 18( వెలుతురు):**
బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి చెందినవారని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ బీసీని ముఖ్యమంత్రిగా నియమించాలి, అలా చేస్తే తాను కూడా పదవికి రాజీనామా చేస్తానని రామచందర్ రావు సవాల్ విసిరారు. కేంద్ర క్యాబినెట్‌లో 20 మంది బీసీలు ఉన్నారని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్లకు 42 శాతం మద్దతు ఇస్తామని, ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే బీజేపీ సహకరిస్తుందని స్పష్టం చేశారు. బీసీల బిల్లులో 10 మంది ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్‌లో జరిగిన కార్యక్రమంలోమాట్లాడారు. అంతకుముందు ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావు వెంట ఎంపి రఘునందనరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. మతప్రాధాన్యత రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెలిపారు. దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని, బీజేపీ అవినీతి రహిత పాలన సాగిస్తోందని రామచందర్ రావు అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునర్వైభవం తీసుకురావాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా బలంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని, బీజేపీ ఒక్క పైసా ఇవ్వలేదన్న ఆరోపణలు కావాలని చేస్తున్నారని రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీ-లను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. గత ప్రభుత్వం లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఉన్నా అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. ఇంతకుముందు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటికీ, మెదక్ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, కొత్త రైల్వే స్టేషన్లు, కొత్త జాతీయ రహదారులు బీజేపీ వల్లే వచ్చాయని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తప్పనిసరిగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ బిజెపికి ఆదరణ పెరిగిందని, మోడీ పాలనపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. జిల్లాల్లోనూ బిజెపి పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

## జ్ఞాన్ వికాస్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు





**వెలుతురు నారాయణఖేడ్ జూలై 18 :**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి మండల కేంద్రములో లోని జ్ఞాన్ వికాస్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు ఆషాడ మాస బోనాలు ఘనంగా నిర్వహించారు. జ్ఞాన్ వికాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బస్వరాజ్, అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి బోనం ఎత్తి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు.. బోనాలు ఎత్తుకుని పులివేశాలు, పోతురాజుల వేషాలు ధరించి డప్పు సప్పుల్ల కొలహాలంతో సందడి చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో పాఠశాల యజమాని ధనరాజ్ ఉపాధ్యాయులు శివ,శంకర్, లక్ష్మణ్, సవిత,భువన, అఖిల కవిత,శ్రీదేవి, అర్చన కొందరు పాల్గొనడం జరిగింది.

## లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల తాళాలు అందించాలి...

**- లేనియెడల బిజెపి పార్టీ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం...**

**- పట్టణ బిజెపి అధ్యక్షులు పూల సంతోష్..**





**జహీరాబాద్ వెలుతురు జూలై 18:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ హెూతి కె వద్ద నిర్మించి లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇంటి తాళాలు వెంటనే అందించాలని పట్టణ బిజెపి అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో స్థానిక ఏమార్వో కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జహీరాబాద్ హెూతి కె దగ్గర నిర్మించిన డబుల్ బెడ్ రూంలు లబ్ధిదారులకు కేటాయించి సుమారు రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటి వరకు వారికి ఇంటి తాళాలు అందించలేదని, కట్టిన ఇండ్లు తుప్పు పడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా నిజమైన నిరుపేదలని గుర్తించి వెంటనే కలెక్టర్ ద్వారా వారికి డబుల్ బెడ్రూంలు ఆలస్యం జరగకుండా వెంటనే మంజూరు చేయాలని ఏమార్వో కు విజ్ఞప్తి చేశారు. లేనియెడల జహీరాబాద్ భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు శ్రీనివాస్ గుప్తా, మఠం విశ్వనాథ్, వీరన్న,పట్టణ ప్రధాన కార్యదర్శులు బొగ్గుల సంతోష్, శోభారాణి, బీజేపీ నాయకులు సోమ అనిల్, రాఘవేందర్, సురేష్,పూరి,నాయక్ కర్కం నాగేందర్, నీలేష్, గడ్డం శ్రీధర్, అప్పం రమేష్, పాలింకర్ సంతోష్, అప్పం శ్రవణ్, విశ్వనాథ్ యాదవ్, అరుణ్, జీవన్ జైన్, టేకూరి వెంకట్, బస్వరాజ్, వంశి, చందు, లావణ్య, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్ వెలుతురు జూలై 18:**
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ లోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో మహారాష్ట్ర బ్యాంకు ఉద్యోగి స్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్కులు, బ్యాగులు, పేన్నుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు, ఈ సందర్భంగా విద్యార్థులకు బుక్స్, పెన్నులను, బ్యాగులను అందజేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బిజెపి నాయకులు అశోక్ రెడ్డి సాయి ముకుంద తదితరులు పాల్గొన్నారు





## ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతంను క్లాప్ కొట్టి ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్ ...

**కరీంనగర్ వెలుతురు జూలై 18:**
సినీ గేయ రచయిత గుండేటి రమేష్ రచన, గానం, దర్శకత్వం లో రూపుదిద్దుకుంటున్న "ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతం ను శుక్రవారం రోజున కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ క్లాప్ కొట్టి ప్రారంభించారు ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శకులు గుండేటి రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ వైభవ షూటింగ్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆగస్టు 2న గుండేటి మ్యూజిక్, మూవీస్ ద్వారా ఆల్బమ్ రిలీజ్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి అధ్యక్షులు , బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, డాక్టర్ పి కిషన్, డైరెక్టర్ అక్కెన భాస్కర్, కొరియోగ్రాఫర్ శ్రీనివాస్ కార్పొరేటర్ బండరమణ రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, దుబాయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**- ఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 18 :**
నారాయణఖేడ్ పట్టణంలోని ఐబి గెస్ట్ హౌస్ లో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు లాటి తూటాలకు బలి అయ్యి స్వరాష్ట్రం సాధించాక గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యను అందిస్తామని ప్రగల్బాలు పలికి విద్యావ్యవస్థను పూర్తిగా ప్రైవేటీకరణకు ప్రోత్సహించింది అన్నారు. అంతేకాకుండా గత 16 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కూడా గత ప్రభుత్వ చేసిన పొరపాట్లు చేస్తూ విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు ఎనిమిది వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాల విషయంలో ఏమాత్రం సిద్ధ వహించకపోవడం దారుణం అన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి మొదటి




ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేసి విద్యార్థులని ఆదుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్య శాఖ మంత్రిని కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చైతన్య,జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి అశోక్ ఇసాక్ సతీష్ ప్రతాప్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం... డ్రగ్స్ రహిత జహీరాబాద్ నిర్మిద్దాం

**- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం అందరూ అవగాహన కల్గి ఉండాలి...**

**- ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కార్యక్రమం అభినందనీయం...**

**- పట్టణ సీఐ శివలింగం**

**జహీరాబాద్ వెలుతురు జూలై 18:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో శుక్రవారం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో "మత్తు పదార్థాలు వాడరాదు- భవిష్యత్ పాడు






చేసుకోరాదు" అనే అంశంపై నిర్వహించిన సెమినార్లో జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు యువకులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణతో భవిష్యత్తులో ఏ రంగంలోనైనా రాణించగలరని అన్నారు. ప్రత్యేకించి నేటి సమాజంలో మహమ్మారిగా వ్యాప్తి చెందుతున్న డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ రహిత సమాజం, డ్రగ్స్ రహిత జహీరాబాద్ ను నిర్మించడంలో విద్యార్థులు యువకులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. దానికి దూరంగా ఉండాలని దీని పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డ్రగ్స్ తో పెద్ద ఎత్తున ఆరోగ్య సమస్యలు కుటుంబ సమస్యలు కుటుంబాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆ రకంగా విద్యార్థిని విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఇలాంటి అవగాహన పై సెమినార్లు నిర్వహించడం పట్ల ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సంఘాలను కార్యకర్తలను అభినందించారు. డ్రగ్స్ రహిత సమాజం డ్రగ్స్ రహిత జహీరాబాద్ నిర్మించడంలో అందరూ తమ తమ పాత్రకి పోషించాలని, డ్రగ్స్ వాడేది, అమ్మేది తెలిస్తే అలాంటి సమాచారం పోలీస్ లకు అందజేయాలని అన్నారు. అనంతరం డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం, ఎస్.మహిపాల్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దుర్గాప్రసాద్ శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్, కళాశాల లెక్చరర్లు సురేష్,షరీఫ్, అనితా రెడ్డి, డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు తిరుపతి మహేష్ మహేశ్వర్ వినోద్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు అధైర్య పడోద్దు

### అండగా మేముంటాం...

**- బిఆర్ఎస్ పట్టణ నాయకుల హామీ...**

**జహీరాబాద్ వెలుతురు జూలై 18:**
గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని హెూతికే వద్ద పది ఎకరాల ప్రభుత్వ భూమిలో సుమారు 36 కోట్ల వ్యయంతో 660 డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించడం జరిగిందని పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నామ రవికిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణ బిఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంబదిత అధికారులచే రాజకీయాలకతీతంగా అధికారులు లాటరీ పద్ధతిలో డ్రా తీసి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. 2023 సంవత్సరం అక్టోబర్ 7 అప్పటి జిల్లా మంత్రి హరీష్ రావు, స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావుతో కలిసి లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. రెండు సంవత్సరాల కాలం గడిచినప్పటికీ ఇప్పటికీ అధికారులు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పజెప్పలేరని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్లను లబ్ధిదారులకు అందజేయడంలో ప్రస్తుత ప్రభుత్వ అధికారుల అలసత్వం తగదని అన్నారు.





గతంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలను అందించిన కూడా తిరిగి అధికారులు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయడం వల్ల లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు అని అన్నారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లను అప్పజెప్పాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు బండి మోహన్, పట్టన పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాకేష్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప,సినియర్ నాయకులు తులసి, పూరషోత్తం రెడ్డి, నర్సింహా రెడ్డి,అలీ, గణేష్, నరేష్ రెడ్డి, దీపక్ అప్పి, ప్రవీణ్ మెస్సి తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి ఇవో పేరుతో నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్



**తిరుపతి,జులై18( వెలుతురు):**
ఫేక్ ఫేస్ బుక్ కేటుగాళ్లు. ఇప్పుడు టీటీడీ ఈవో శ్యామలరావు పేరుతో ఫేక్ ఫేస్ బుక్ అకౌంట్ క్రియేట్ చేశారు. ఫేక్ అకౌంట్ నుండి మెసేజ్ లు పంపి డబ్బులు అడుగుతున్నారని... భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి సూచించింది. ఈవో శ్రీ జె. శ్యామలరావు పేరుతో ఫేస్‌బుక్‌లో గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ ఖాతాను సృష్టించి, భక్తులకు సందేశాలు పంపుతూ డబ్బులు కావాలని కోరుతున్నారని టీటీడీ దృష్టికి వచ్చిందని... ఇది పూర్తిగా మోసగాళ్ల నకిలీ చర్యగా గుర్తించడం జరిగిందని పేర్కొంది. భక్తులు ఇటువంటి నకిలీ అకౌంట్లకు దూరంగా ఉండాలని టీటీడీ కోరింది. ఎవరికైనా ఇలాంటి సందేహాస్పద సందేశాలు వస్తే వెంటనే టీటీడీ విజిలెన్స్ విభాగానికి చెందిన సెల్ నెం: 9866898630. లేదా టీటీడీ టోల్ ఫ్రీ నెం: 18004254141 కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని కోరింది.భక్తులు కేవలం అధికారిక వెబ్‌సైట్, సోషల్ మీడియా అధికారిక ఖాతాల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని విజ్ఞప్తి చేసింది.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

**- ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన**



**రాయ్‌పూర్,జులై18( వెలుతురు):**
ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు- చేసుకుంది. మావోయిస్టులు ఉన్నారనే ఇం-టె-లిజెన్స్ సమాచారంతో పోలీసులు అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మావోలు ప్రతిదాడి చేసేందుకు కాల్పులు జరిపారు. దీంతో ఇరు వర్గాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురు మావోల మృతదేహాలతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఎకె-47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, కొన్ని పేలుడు పదార్థాలు ఉన్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు- పోలీసు అధికారులు వెల్లడించారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా సమాచారం మేరకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ప్రతిస్పందించాయి. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారని అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని, ఆపరేషన్ ముగిసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

## పిడుగుపాటుకు కొడుకు మృతి

**- ఎగిరి అవతల పడ్డ తండ్రి**

**జయశంకర్ భూపాలపల్లి,జులై 18( వెలుతురు):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో పిడుగుపడి యువకుడు మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లారం గ్రామంలో మొగిలయ్య, సునీత అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు నాగరాజు డిప్లొమా పూర్తి చేసి ఇంటి వద్ద తండ్రికి పొలం పనులకు సహాయం చేసేవాడు. బోరు మోటర్‌ను వెలికి తీసేందుకు తండ్రితో కలిసి నాగరాజు మానేరు నదిలోకి వెళ్లాడు. బోరులోని మోటార్‌ను బయటకు తీస్తుండగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుంది. భారీ శబ్ధంతో నాగరాజుపై పిడుగు పడడంతో అతడు ఘటనా స్థలంలో మృతి చెందాడు. తండ్రి మొగిలయ్య ఎగిరి రెండు మీటర్ల దూరంలో పడ్డాడు. ఈ ప్రమాదంలో మొగిలయ్య కాలుకు గాయాలయ్యాయి. దీంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# మద్యం కుంభకోణంలో తుదిదశకు సిట్ విచారణ

- ఆధారాలతో అడ్డంగా దొరికిన గత పాలకులు
- దోపిడీని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంది
- టిడిపిపి సమావేశంలో చంద్రబాబు




**అమరావతి,జులై18( వెలుతురు):**

వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో సిట్ విచారణ తుది దశకు చేరిందని సీఎం చంద్రబాబు అన్నారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అన్ని ఆధారాలతో గత పాలకులు అడ్డంగా దొరికారు. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దోచుకున్నారు. దోపిడీ ఏ స్థాయిలో జరిగిందో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. కేసు విచారణ పారదర్శకంగా జరగాలనే ఇప్పటివరకు మాట్లాడలేదు. జగన్.. తాను చేసిన తప్పుల్ని కూడా మనమీదకు నెట్టేసే రకం. కేంద్రంలో తెదేపా కీలకపాత్ర పోషిస్తున్నందున ఎంపీల తీరు ఇంకా మెరుగుపడాలి. రాష్ట్ర అంశాలే ప్రధాన అజెండాగా ఎంపీలు ఇంకా బాగా మాట్లాడాలి. రాష్ట్ర ప్రగతిని దేశస్థాయిలో వివరించాల్సిన బాధ్యత ఎంపీలదేనని చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. 9 ప్రధాన అంశాలు అజెండాగా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. వివిధ కేంద్ర పథకాల ద్వారా రుణాల మంజూరులో జాప్యం, మహిళా ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియాలో వైకాపా అసభ్య ప్రచారం వంటి అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి పాలనలో అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులు తెచ్చుకున్నామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంపై ప్రస్తావించబోతున్నాం. ఎమర్జెన్సీ పాలనకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దానిపై చర్చిస్తాం. క్వాంటం వ్యాలీపై చర్చిస్తాం. భారత్ గౌరవ్ రైళ్లు, ఏరోస్పేస్ పాలసీపై పార్లమెంట్‌లో చర్చిస్తాం. పెండింగ్ ప్రాజెక్టుల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని కోరతామని అన్నారు.

# దేవాదులపై రాజకీయ రగడ

- నీటి విడుదలకు ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని
- మరునాడే నీటి విడుదల పేరుతో ఎర్రబెల్లి పాదయాత్ర



**జనగామ,జులై18( వెలుతురు):**

దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేయాలని.. లేదంటే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. దేవాదుల నుంచి నీటిని విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం మాదాపురం దంతాలతండా నుంచి పాదయాత్రని శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. పాదయాత్రలో రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ రైతుల పక్షానా పోరాడుతోందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకి మేలు చేసిందని ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పుకొచ్చారు. కాగా.. పాలకుర్తిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దేవాదుల నుంచి నీటి విడుదలపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాటర్ వార్ కొనసాగుతోంది. దేవాదుల నీటిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య రాజకీయ రగడ రాజుకుంది. దేవాదుల నీటి విడుదలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు మధ్య దేవాదుల నీటి పంచాయతీ రగులుతోంది. దేవాదుల నీటి విడుదలపై గురువారం అధికారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమావేశం అయ్యారు. నీటిని విడుదల చేయాలని అధికారులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశించారు. ఈ క్రమంలోనే ఎర్రబెల్లి దయాకర్‌రావు పాదయాత్ర చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# కర్ణాటక సిఎం సిద్ధరామయ్య కీలక నిర్ణయం

- అభివృద్ధి కింద ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్

**బెంగళూరు,జులై18( వెలుతురు):**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. దీంతో ఎమ్మెల్యేలంతా ఆనందంగా ఉన్నారు. నియోజకవర్గంలో తము కోరుకున్న విధంగా పనులు చేసుకోవచ్చని భావిస్తున్నారు. అయితే పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీ-వల ఎమ్మెల్యేలు మొరపెట్టు-కున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటు-పడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ- సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ- సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- 3 కోట్ల 63 లక్షల 8 వేల వడ్డీ లేని రుణాల చెక్కు పంపిణీ..
- 25 కోట్ల 71 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణాల చెక్కు పంపిణీ..
- 15 కోట్ల 66 లక్షల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మొప్మా)కు చెక్కు పంపిణీ..
- పంపిణీ చేసిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి...







**జహీరాబాద్ వెలుతురు జులై 18:**

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే తపన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంకు ఉందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఇందిరా శక్తి విజయోత్సవ వేడుకల్లో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఆయా మండలాలకు చెందిన మహిళా స్వయం సహాయక బృందాలకు మంజూరైనా 3 కోట్ల 63 లక్షల 8 వేల వడ్డీ లేని రుణాల చెక్కును, 25 కోట్ల 71 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణాల చెక్కును, 15 కోట్ల 66 లక్షల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మొప్మా)కు చెక్కులను రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తోందని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తూ రాజకీయాల్లోనూ రాణించాలని రేవంత్ సర్కార్ ఆశిస్తుందని గుర్తు చేశారు. జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో 50 శాతం అసెంబ్లీ లోను 33 శాతం రిజర్వేషన్లకు ఇప్పటికే ఆమోదము లభించిందని చెప్పారు.

పార్లమెంటులోనూ మహిళలు ఎంపీలుగా 33 శాతం రిజర్వేషన్లు త్వరలో అమలు కాలు ఉన్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు ఉచితంగా అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే మంచి ఆశయంతో ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు ప్రభుత్వం చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలలో పాల్గొన్న మహిళలకు స్పీకర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ టౌన్, మండల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాచారం దేవస్థానం లో అభివృద్ధికి శ్రీకారం

- మాస్టర్ ప్లాన్ అప్రూవల్ చేయాలని పాలక మండలి తీర్మానం
- కొలువుదీరిన కొత్త పాలక మండలి
- ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త అధ్యక్షతన అత్యవసర సమావేశం
- ఆర్జిత సేవలు అన్ని జరిగేలా చర్యలు
- శని ఆది వారాల లో దర్శన సమయంలో మార్పు



**నాచారం, వర్గల్, తూప్రాన్, వెలుతురు జులై,18:**

నాచారం దేవస్థానం లో కొత్త పాలక మండలి కొలువుదీరిన కొద్ది రోజుల్లోనే అభివృద్ధికి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త అధ్యక్షతన శ్రీకారం చుట్టి అత్యవసర సమావేశం ఏర్పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త తెలిపారు. ముందుగా ఆలయ అభివృద్ధి కి మాస్టర్ ప్లాన్ అప్రూవల్ చేయాలని పాలక మండలి ఏకగ్రీవ తీర్మానం చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త స్పష్టం చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన పట్టిక లిస్ట్ ప్రకారం భక్తుల కోరిక మేరకు ఆర్జిత సేవలు అన్ని జరిగేలా చర్యలు తీసుకుంటామని ఇందుకు అనుగుణంగా కార్యనిర్వహణాధికారి కి ఆదేశాలు జారీ చేసినట్లు చైర్మన్ తెలిపారు. ప్రధానంగా రాష్ట్ర రాజధానికి అత్యంత సమీపంలో ఉన్న మహిమాన్విత క్షేత్రం అయిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కు రావడానికి చాలా మంది భక్తులు ఆసక్తి చూపిస్తున్నారని జంట నగరాల భక్తుల కోరిక మేరకు ఆలయ పూజారులతో సమావేశం నిర్వహించి శని ఆది వారాల లో దర్శన సమయంలో మార్పు చేసి మధ్యాహ్నం 2 గంటల వరకు భక్తుల దర్శనార్థం దేవాలయం తెరిచి ఉంచాలని ఆదేశిస్తూ ఈ సమాచారం భక్తులకు చేరేలా విరివిగా ప్రచారం చేసి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంతే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం రాత్రి వేళల్లో బస చేయాలని ఆహ్వానిస్తున్నాము అని తెలిపారు. శ్రీ నాచగిరి దేవాలయం వద్ద ఒక్క రాత్రి నిద్రిస్తే స్వామి కృపా కటాక్షంతో భూత, ప్రేత, చేతబడి, తదితర దుష్ట శక్తులు దూరం అవుతాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసంతో ఇక్కడికి వస్తుంటారని అలాంటి భక్తులకోసం ఆలయం వద్ద నిర్మించిన సత్రాల శుక్రవారం పాలక వర్గ సభ్యులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. సత్రాలలో మరుగు దొడ్లు, స్నానపు గదులు మరమ్మత్తులు చేపట్టి, నీటి సరఫరా తోపాటు అన్ని విధాలుగా మౌలిక వసతులు కల్పించాలని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు సూచించారు. ఈ సమావేశంలో పాలక మండలి సభ్యులు, ఉషశ్రీ, సురేందర్ రెడ్డి, కే.పద్మ, చాకలి శ్రీనివాస్, శేఖర్ సెట్, నాగరాజు సెట్, కిష్టయ్య, శ్రీహరి, తిరుమల రావు, ఈఓ విజయ రమణ రావు, ఎక్స్ ఆఫీసియో సభ్యులు శ్రీ జగన్ పంతులు, సిబ్బంది, పూజారులు తదితరులు పాల్గొన్నారు .

# నిమిష ప్రియ కేసులో యెమెన్‌కు వెళతాం

- అనుమతి ఇవ్వాలని సుప్రీంకు మొర
- కేంద్రం వద్దకే వెళ్లాలని సుప్రీం సూచన

**న్యూఢిల్లీ,జులై18( వెలుతురు):**

యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇది అత్యంత సున్నితమైన వ్యవహారమని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. తమవంతుగా ఉరిశిక్షను తప్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ కేసులో బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు తాము యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిమిష తరఫున బృందం సుప్రీంకోర్టును కోరింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం వద్దకే వెళ్లాలని సూచించింది. నిమిష ప్రియ కేసుపై తాజాగా అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఆమెకు మరణశిక్ష అమలును యెమెన్ తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని కేంద్రం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో తమవైపు నుంచి



చర్యలు కొనసాగుతున్నాయని కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఆమె క్షేమంగా స్వదేశానికి తిరిగి రావాలని ప్రభుత్వం కోరుకుంటు-న్నట్లు- తెలిపారు. ప్రభుత్వం స్పందనపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తం చేసింది. నిమిష ప్రియ కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది. విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరఫున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్ వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున దీనిపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది. యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16న మరణశిక్ష అమలు చేయాల్సిఉండగా.. చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వం దీన్ని వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. అయితే, ఈ బ్లడ్ మనీకి తాము ఎన్నటికీ అంగీకరించబోమని బాధిత కుటుంబం చెబుతోంది. మరణించిన వ్యక్తి సోదరుడు ఈ విషయంలో శిక్ష అమలు కావాలని గట్టిగా కోరుకుంటున్నాడు. బ్లడ్‌మనీని అంగీకరించబోమని ఖరాఖండిగా చెప్పాడు. దీంతో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. దీంతో ఈ కేసు ఎలా ముగుస్తుందోన్న ఉత్కంఠ నెలకొంది.

# కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన

- రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన
- రెండు రాష్ట్రాల సిఎంలు మాట్లాడుకోవద్దా
- కెటిఆర్,హరీష్ రావుల తీరుపై జగ్గారెడ్డి ఫైర్

**హైదరాబాద్,జులై 18( వెలుతురు):**

కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన, రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అంటూ కెటిఆర్,హరీష్‌రావులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. 'మీరు ఫాం హౌజ్‌లో పడుకున్నారని, మమ్మల్ని కూడా ఫాం హౌజ్‌లోనే పడుకోమంటారా?' అంటూ జగ్గారెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.. తెలంగాణ హక్కుల కోసమే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల అంశాలపై ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించడంలో తప్పేముందని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు కళ్ళు దొబ్బినయా అంటూ మండిపడ్డారు. సెక్రటేరియట్ కట్టడానికే ఒక టర్మ్ అంత వాడుకున్నారంటూ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కేసీఆర్ పర్మినెంట్‌గా ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు రాజభోగాలు అనుభవించి పదవి పోయే సరికి షాక్‌లో ఉన్నారంటూ సె-టైర్ విసిరారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్ళారా అని ప్రశ్నించారు. బట్ట కాల్చి సీఎంపై మంత్రులపై వేస్తానంటే ఎలా అంటూ ఫైర్ అయ్యారు. కేటీ-ఆర్‌కు పదవి పోయాక పదవిలేదనే స్ట్రోక్, ఒకవైపు చెల్లెలి స్ట్రోక్, మరోవైపు బామ్మర్ది స్ట్రోక్ వచ్చిందంటూ సె-టైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత జై తెలంగాణ అనడం ఎందుకు అని ప్రశ్నించారు. పార్టీ నుంచి తెలంగాణ పదాన్ని తీసేసిన వాళ్లు తెలంగాణ కోసం అడిగే అర్హత ఎక్కడిదని నిలదీశారు. పార్టీ పేరులో టీ-ఎందుకు తీశారు? బీ ఎందుకు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ పేరు నుంచి తెలంగాణ పదం తీసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలన్నారు. 'హరీష్ రావు ఎక్కడ పడుకుంటే మాకెందుకు? ఎవడిని గోకితే మాకేంటి? మేం తొక్కేది ఉంటే



డైరెక్ట్ తొక్కుతాం. పోలీసులను అడ్డు పెట్టు-కోవాల్సిన అవసరం మాకేంటి? కేటీ-ఆర్ జోకులు వేస్తున్నాడు. రేవంత్‌కు కేసీఆర్‌కు క్రేజ్ ఉంది. కేటీ-ఆర్, హరీష్‌లకు క్రేజ్ ఉండడం ఏంటి? కేసీఆర్ ఉన్నన్ని రోజులే కేటీ-ఆర్, హరీష్ రావుకు ఉనికి ఉంటు-ంది. అసెంబ్లీలో రేవంత్ ఉంటాడు కాబట్టే కేసీఆర్ రావడానికి భయపడుతున్నారు. అసెంబ్లీ పెట్టమని ప్రతిపక్షం డిమాండ్ చేస్తది. ప్రభుత్వం అసెంబ్లీ పెడుతామంటే ప్రతిపక్షం భయపడుతుంది. హరీష్ అంత యాక్టింగ్ మాకు రాదు. ఉత్తమ్ యాక్టర్ కాదు... ఫైటర్. కాళేశ్వరం విషయంలో కేసీఆర్, హరీష్ చేసింది మామూలు ఓవర్ యాక్షన్ కాదు. హరీష్, కేటీ-ఆర్, బండి సంజయ్ అచానక్ లీడర్లు' అంటూ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంచలన కామెంట్స్ చేశారు. ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగం అయ్యి బనకచర్ల గురించి మాట్లాడినట్లు-న్నారన్నారు. ఫస్ట్ -టైం మంత్రి కాబట్టి అవగాహన లేకుండా ఎజెండాలో లేని అంశాన్ని మాట్లాడారని తెలిపారు. జలశక్తి శాఖ ప్రకటనలో బనకచర్ల అంశం లేనేలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# కేటీఆర్, లోకేష్ డిన్నర్ మీటింగ్ .

హైదరాబాద్, జూలై 18, ( వెలుతురు)



తెలంగాణ రాజకీయాల్లో సంచలనం జరగబోతుందా? ఉప్పు, నిప్పులు కలవడానికి కారణాలేంటి? ఇదే ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. బీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీ రెండూ ఒకరంటే ఒకరికి పడవు. అది జగమెరిగిన సత్యం. కేసీఆర్, జగన్ కు, చంద్రబాబు, రేవంత్ రెడ్డిలకు మధ్య ఉన్న కెమెస్ట్రీ అందరికీ తెలుసు. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన కేసీఆర్ వేరే పార్టీ పెట్టుకుని ముఖ్యమంత్రి అయినప్పటికీ చంద్రబాబును తొలి నుంచి వ్యతిరేకించడంలో ముందుంటారు. అందుకే జగన్ కు దగ్గరయ్యారు. జగన్, కేసీఆర్ లు రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య అనేక సార్లు చర్చలు జరిగాయి. ఒకరి వద్దకు మరొకరు వెళ్లి కలుసుకుని కష్టసుఖాలను మాట్లాడుకున్నారు. ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు జాతీయ స్థాయిలో పడకపోయినా, వీరిద్దరి మధ్య సత్సంబంధాలున్నాయన్నది వాస్తవం. అందుకే ఇప్పటికే ఒకసారి హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో సమావేశమై ఇరు రాష్ట్రాల మధ్య విభజన సందర్భంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించుకునే దిశగా చర్చలు జరిగాయి. తాజాగా ఢిల్లీలో గోదావరి, కృష్ణా నదీ జలాల వాటాపై కూడా ఇరు రాష్ట్రాల ముఖ్మమంత్రుల సమావేశం జరిగింది. ఎవరు అధికారంలో ఉన్నా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సయోధ్య కలిగి ఉండటం అందరూ హర్షించదగ్గ విషయమే. కానీ ఇక్కడ అర్థం కాని విషయమేంటంటే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమావేశం అవ్వడంపైనే చర్చ జరుగుతుంది. ఇది అఫిషియల్ మీటింగ్ కాదు. డిన్నర్ మీటింగ్ అని సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇరువురు నేతలు యువ నేతలు కలవడంతో ఖచ్చితంగా తాజా రాజకీయాలపై చర్చ జరిగి ఉంటుందన్న అంచనాలు మాత్రం వినపడుతున్నాయి. అయితే ఏ అంశంపై చర్చించడానికి కేటీఆర్, లోకేశ్ కలిశారన్నది తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలపై వీళ్లిద్దరూ మాట్లాడుకున్నారా? అంటే రెండు పార్టీలు కలసి పోటీ చేసే అవకాశం లేదు కాబట్టి ఆ విషయం మాత్రం కాదని అందరికీ తెలుసు. కాకుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపైనే కేటీఆర్, లోకేశ్ చర్చించి ఉంటారని అంటున్నారు. జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందినప్పుడు కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చారు. మాగంటి గోపీనాథ్ 2014లో టీడీపీ గుర్తుపై గెలిచి తర్వాత బీఆర్ఎస్ లోకి మారారు. త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాట్లాడుకునేందుకు మాత్రమే ఈ ఇద్దరు నేతలు కలిసినట్లు ప్రచారం జరుగుతుంది. మాగంటి గోపీనాథ్ కుటుంబం నుంచి ఎవరినైనా పోటీకి దింపాలా? మరెవరైనా అభ్యర్థిని బరిలోకి దింపితే ఎలా ఉంటుందన్న దానిపై ఇద్దరి మధ్య చర్చ జరుగినట్లు తెలిసింది. కేటీఆర్, లోకేశ్ భేటీలో కేవలం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మీద మాత్రమే చర్చ జరిగి ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మొత్తం మీద ఇద్దరు యువనేతల కలయిక మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కాక పుట్టిస్తుందనే చెప్పాలి.

# క్రెడిట్ వార్ షురూ


హైదరాబాద్, జూలై 18, ( వెలుతురు)

తెలంగాణ వాటర్ వార్‌లో నయా ట్రెండ్ షురూ అయింది. ప్రాజెక్టులు, వాటి ఖర్చుల లెక్కలు, అవినీతి ఆరోపణలు, అంకెలు-రంకెలు పక్కకుపోయాయి. ప్రస్తుతం నీటి పారుదల రాజకీయం ప్రవహిస్తోంది. ప్రాజెక్టుల చుట్టూ లేటెస్ట్ పొలిటికల్ రౌండ్ షురూ అయింది. ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల విషయంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. గత బీఆర్ఎస్ సర్కార్%ా%సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని అధికార కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ప్రాజెక్టుల నుంచి కాంగ్రెస్ సర్కార్ విడుదల చేస్తున్న ప్రతి నీటిబొట్టు తమ కష్టమే అంటోంది గులాబీ పార్టీ. నీటి విడుదల తమ పుణ్యమే అంటూ క్లెయిమ్ చేసుకుంటోంది బీఆర్ఎస్..లేటెస్టుగా భద్రాద్రి సీతారామ ప్రాజెక్ట్ నుంచి గోదావరి జలాలను విడుదల చేశారు. అశ్వాపురం మండలం బీ.జీ. కొత్తూరు దగ్గర.. మొదటి లిఫ్ట్ పంప్ హౌస్ నుంచి గోదావరి జలాలు ప్రవహించాయి. సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల ఆలస్యం కావడంతో.. పంటలు ఎండకుండా గోదావరి జలాలను విడుదల చేసినందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఇదంతా తమ కష్టమే అంటోంది బీఆర్ఎస్. గతంలో కేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్టే, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు హరీష్. ఈమేరకు ఆయన X లో పోస్ట్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ నుంచి జలాల విడుదల క్రెడిట్ తమదేనంటూ చెప్పకనే చెప్పారు హరీష్.ఇక కొద్ది రోజుల ముందు కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారు. అప్పుడు కూడా ఇలాంటి ట్వీట్‌తోనే పొలిటికల్ హీట్ పెంచారు హరీష్. సాగునీరందక అవస్థపడుతున్న లక్షలాదిమంది రైతులతో తరలివచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటేగాని ప్రభుత్వంలో చలనం రాలేదని, తాము ప్రశ్నించాకే.. కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అది తమ విజయమే అంటూ తమ ఖాతాలో వేసేసుకున్నారు హరీశ్‌రావు. బొట్టుబొట్టులో రాజకీయంతో తెలంగాణ పాలిటిక్స్ వేడెక్కాయి.

## ఓఆర్ఆర్పై ఘోర ప్రమాదం.. ముగ్గురి మృతి

రంగారెడ్డి జూలై 18, ( వెలుతురు)

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదిభట్ల వద్ద ఓఆర్ఆర్పై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులను కావలి బాలరాజు, గుగులోత్ జనార్ధన్, మాలోత్ చందులాల్గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని



కారులోనుంచి అతికష్టంమీద బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ విస్తరణ

నల్గొండ, జూలై 18, ( వెలుతురు)

తెలంగాణ రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరో ముఖ్యమైన అడుగు వేసింది. ఘట్కేసర్ నుంచి యాదాద్రి వరకు 33 కిలోమీటర్ల దూరంలో మల్టీ-మోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ విస్తరణకు కేంద్ర రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టును సాధించేందుకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.100 కోట్ల నిధులను కేంద్రం విడుదల చేసింది.ఈ నిర్ణయంపై భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి రైల్వే మంత్రిత్వ శాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు భువనగిరి ప్రజల భవిష్యత్‌కు సరికొత్త బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పటి నుంచో ఈ ప్రాజెక్టు కోసం డిమాండ్ వినిపిస్తోంది. ఏడాది ఏప్రిల్ నెలలో కూడా పార్లమెంట్‌లో ఈ అంశాన్ని కాంగ్రెస్ ఎంపీలు లేవనెత్తారు. జీరో అవర్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఈ రూట్ పొడిగిస్తే యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి వెళ్లే భక్తులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వాదించారు. అప్పట్లో కాంగ్రెస్ ఎంపీలు వేసిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వివరణాత్మక సమాధానం ఇచ్చారు. కేంద్రం సహకారం పూర్తిగా ఉంటుందని అప్పుడే తెలిపారు. చెప్పినట్టుగానే ఇప్పుడు ఘట్కేసర్ నుంచి యాదాద్రి వరకు 33 కిలోమీటర్ల విస్తరణ ప్రాజెక్టును ఓకే చెప్పింది. ఈ ప్రాజెక్టుకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.100 కోట్లు మొదటి విడతగా




కేటాయించింది. ఈ నిధుల విడుదలతో పాటు, భూసేకరణ, ఇతర ముందస్తు పనులు వేగవంతం చేయడానికి అవకాశం కల్పించింది. విస్తరణ రాష్ట్రంలో రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణిస్తున్నారు. ఈ 33 కిలోమీటర్ల ప్రాజెక్టు ద్వారా, ఘట్కేసర్ నుంచి యాదాద్రి వరకు సుస్థిర, వేగవంతమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. ఈ మార్గం ప్రధానంగా యాదాద్రి దేవాలయానికి వెళ్లే లక్షల మంది భక్తులకు, సమీప ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. ఈ ప్రాజెక్టు పూర్తైన తర్వాత, రోడ్డు రవాణా ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ ప్రాజెక్టు సమీప గ్రామాల్లోని ఆర్థిక వ్యవస్థను పుంజుకునేలా చేసి, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. ఈ మార్గం నిర్మాణం కేవలం రవాణా సౌకర్యం మాత్రమే కాదు, రాష్ట్రంలో పర్యాటక రంగానికి కూడా కొత్త ఊపిరి పోసే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టును 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ. 330 కోట్లతో ప్రతిపాదించినప్పటికీ.. నిధుల కేటాయింపులో జాప్యం కారణంగా పనులు ఆలస్యమయ్యాయి. ప్రస్తుతం మొత్తం వ్యయం రూ. 464 కోట్లకు చేరగా.. ఈ పనులను కేంద్ర ప్రభుత్వమే పూర్తిస్థాయిలో చేపట్టనుంది. రైల్వే అధికారుల అంచనా ప్రకారం రెండేళ్లలోపు ఈ పనులు పూర్తవుతాయిఎంఎంటీఎస్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి యాదాద్రికి ప్రయాణం గణనీయంగా సులభతరం అవుతుంది. కేవలం రూ. 20 టిక్కెట్‌తో సుమారు గంటలోపే యాదాద్రి ఆలయానికి చేరుకునే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. యాదాద్రి, జనగామ జిల్లా ప్రజలు సులువుగా హైదరాబాద్‌కు చేరుకోవచ్చు. కాగా, జనగామ వరకు ఎంఎంటీఎస్ పొడిగింపునకు మరోమారు కేంద్రంతో చర్చిస్తానని ఎంపీ చామల వెల్లడించారు. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు 21 కిలోమీటర్ల మేర కొత్తగా రెండు ఎంఎంటీఎస్ లైన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఘట్‌కేసర్ నుంచి మరో 33 కిలోమీటర్ల మేర కొత్త లైను వేస్తే యాదాద్రి కనెక్టివిటీ పూర్తి అవుతుందని చెప్పారు.

# గ్రేటర్ లో మూడు నియోజకవర్గాల్లో ఎన్నికలు

హైదరాబాద్, జూలై 18, ( వెలుతురు)

తెలంగాణ రాజకీయం ఫుల్ హీట్ మీదుంది. నువ్వానేనా..తగ్గేదేలే అంటూ అధికార కాంగ్రెస్, అపోజిషన్ బీఆర్ఎస్ సవాళ్లు, ప్రతిసవాళ్లు..విమర్శలతో పొలిటికల్ వార్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తున్నాయి. ఇదే టైమ్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పార్టీలు రెడీ అవుతున్నాయి. మాగంటి గోపినాథ్ సతీమణి సునీతను బరిలోకి దింపాలని గులాబీ పార్టీ ఆల్రెడీ డిసైడ్ అయిందంటున్నారు.ఇప్పటికే గ్రౌండ్‌లో పరిస్థితులను అంచనా వేయడానికి సర్వే కూడా చేయించినట్లు తెలుస్తోంది. అయితే జూబ్లీహిల్స్‌తో పాటు గ్రేటర్‌లో మరో రెండు బైపోల్స్ రాబోతున్నాయన్న టాక్ ఊపందుకుంది. ఖైరతాబాద్ అసెంబ్లీ సీటుకు కూడా ఉప ఎన్నిక రావొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌లో గెలిచి..కాంగ్రెస్‌లో చేరి..హస్తం పార్టీ సింబల్ మీద ఎంపీగా కంటెస్ట్ చేసిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటం ఖాయమన్న చర్చ జరుగుతోంది. ఈ నెల 18 తర్వాత ఎప్పుడైనా కోర్టు తీర్పు రావొచ్చంటున్నారు.ఈ నేపథ్యంలోనే అనర్హత వేటు పడే కంటే ముందే రాజీనామా చేయాలనే ఆలోచనలో దానం ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే మంత్రి పదవి ఇస్తానంటే..జూబ్లీహిల్స్‌లో పార్టీని గెలిపిస్తా..తాను రిజైన్ చేసి ఖైరతాబాద్‌లో మళ్లీ గెలుస్తానని దానం కండీషన్ పెడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే వారం రోజుల్లోపే దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారని అంటున్నారు. నెలాఖరులో జరిగే మంత్రివర్గ విస్తరణలో ఆయనకు చోటు దక్కడం పక్కా అని..మినిస్టర్ హోదాలోనే ఆయన ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేస్తారని కూడా గాంధీభవన్ వర్గాల ఇన్ సైడ్ టాక్.దానం రిజైన్ చేస్తే గ్రేటర్‌లో రెండు బైపోల్స్ పక్కా. అదీ కూడా పక్క



పక్క నియోజకవర్గాల్లోనే ఎన్నికలు జరగనున్నాయి. ఇదే క్రమంలో ఎమ్మెల్యే రాజాసింగ్ ఎపిసోడ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్..బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ సందర్భంగా రాజీనామా చేయడం దుమారం లేపింది. ఇప్పుడు ఆయన రిసిగ్నేషన్‌ను పార్టీ హైకమాండ్ ఆమోదించడంతో రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి కూడా రిజైన్ చేస్తారన్న టాక్ వినిపిస్తోంది. బీజేపీ నేతలు కూడా రాజాసింగ్ రాజీనామా చేయాలన్న డిమాండ్లు తెస్తున్నారు.అవసరమైతే అనర్హత వేటు కోసం స్పీకర్‌కు కంప్లైంట్ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రాజాసింగ్ కూడా ఎమ్మెల్యే పదవికి రిజైన్ చేయాలని భావిస్తున్నారట. అదే జరిగితే గ్రేటర్ హైదరాబాద్‌లో మూడు బైపోల్స్ రావడం పక్కా. అటు దానం..ఇటు రాజాసింగ్ జూబ్లీహిల్స్ బైపోల్ నోటిఫికేషన్ వచ్చే కంటే ముందే రిజైన్ చేస్తే..మూడు బైపోల్స్‌కు ఒకేసారి నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అటు దానం..ఇటు రాజాసింగ్ డెసిషన్ తీసుకుంటే మాత్రం.. భాగ్యనగరం వేదికగా మినీ దంగల్ పక్కా.ఇదే జరిగితే పార్టీల వ్యూహాలు, ప్రతివ్యూహాలు ఎలా ఉండబోతున్నాయనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. అంతేకాదు ఒకేసారి మూడు బైపోల్స్ అంటే చిన్న విషయం కాదు. అన్నీ పార్టీలకు ప్రెస్టేజ్‌కా సవాల్. ఇందులో బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాలు రెండు..బీజేపీది ఒకటి. ఇప్పటికే గ్రేటర్‌లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బైపోల్‌లో గెలిచిన కాంగ్రెస్..మూడు సీట్లకు ఉప ఎన్నికలు వస్తే మాత్రం ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం ఉందిఇక రాజాసింగ్ విషయానికొస్తే బీజేపీ అధిష్టానం తన రాజీనామాను ఆమోదిస్తుందని ఆయన ఊహించలేదట. తన వెర్షన్ విని..అంతా సెట్‌రైట్ చేస్తారని భావించారట. అయితే రాజీనామా ఆమోదంతో..రాజాసింగ్ మహారాష్ట్ర రాజకీయాల్లోకి వెళ్లడం పక్కా అన్న టాక్ వినిపిస్తోంది. మహారాష్ట్రలోని ఉద్దవ్ శివసేనలో చేరి..ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా ఉంటూ..అక్కడ..ఇక్కడ పాలిటిక్స్ చేయాలనేది రాజాసింగ్ వ్యూహమట.లేకపోతే మహారాష్ట్రలోనే యాక్టీవ్ పాలిటిక్స్‌లో ఉండాలనేది రాజాసింగ్ ఆలోచన అని కూడా చెప్తున్నారు. ఈ క్రమంలో గోషామహల్ నుంచి మళ్లీ పోటీ చేసి గెలవాలనే కసితో రాజాసింగ్ ఉన్నా..బీజేపీ ఆయనపై అనర్హత ఫిర్యాదు చేసినా..బైపోల్ రావడం ఖాయం. అదే జరిగితే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు ముందే..రాష్ట్ర రాజధానిలో మూడు అసెంబ్లీ సీట్ల ఎన్నికల సమరం పొలిటికల్ హీట్‌ను పెంచనుంది. దానం ఇచ్చిన ఆఫర్‌పై కాంగ్రెస్ ఎలా స్పందిస్తుంది..? ఎమ్మెల్యే పదవికి రాజీనామాపై రాజాసింగ్ ఆలోచనేంటి.? అనేది చూడాలి మరి

# టీచర్ల రేషనలైజేషన్ పై గురి...

## నచ్చిన చోటికి సర్దుబాటు చేస్తే నజరానా

మహబూబ్ నగర్ జూలై 18, ( వెలుతురు)

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే చెప్తూ వస్తున్నాయి. కానీ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థులకు విద్యానందించడం మిన హా మిగతా అన్ని వ్యాపారాలోనూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని బాహాటంగా విమర్శ లు వ్యక్తం అవుతున్నాయి.రియల్ ఎస్టేట్, చి ట్టీలు, బెట్టింగ్ యాప్స్ ప్రమోట్, షేర్ మార్కెట్లలో పెట్టుబడులు, ఇతర ప్రైవేటు పాఠశా లలు కళాశాల నిర్వహణ వంటి వాటిపై శ్రద్ధ చూపుతూ వ్యాపార సామ్రాజ్యం ఏర్పాటుకు శ్రద్ధ చూపుతున్నారని చర్చ జరుగుతుంది. అందుకు పాఠశాలకు ఇలా వెళ్ళామా అలా వచ్చామా అన్నట్లుగా నివాసగృహానికి అతి చేరువలో పాఠశాల ఉండే విధంగా సర్దుబా టు ప్రక్రియను అనుకూలంగా మలుచుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి.

గత ప్రభు త్వంలో ఉపాధ్యాయులు విద్యార్థుల లేని పా ఠశాలలను మూసేయడంతో ఆ ప్రాంతంలో విద్యార్థులు పూర్తిగా నష్టపోతారని భావించి ఈ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి మూతబడ్డ పాఠశాలను కూడా తెరిపించింది. కాగా ఆయా పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య కు ఆధారంగా ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాల్సి ఉంది. విద్యార్థుల సంఖ్య కనుగొనగా ఉపాధ్యాయుల సంఖ్య తగ్గినచోట ఎ క్కువగా ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.దీనిని ఆసరాగా చేసుకొని డుమ్మా కొట్టే పంతులు ముందు వరుసలోకొచ్చి త మకు అనుకూలమైన పాఠశాలకు సర్దుబా టు చేయాలని రాజకీయ ఉపాధ్యాయ సం ఘాల నేతల ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అదునుగా భావించిన ఓ డుమ్మా టీచర్ డీఈఓ కార్యాలయాల కేంద్రంగా తప్పుడు సర్దుబాటుకు రాచ మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. అందుకు ఒక్కో సర్దుబాటుకు టీచర్ నుండి సుమారు 30 నుండి 50 వేల వరకు వసూళ్లు కూడా చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.గతంలో సర్దుబాటు చేసిన ఉపాధ్యాయులు సొంత స్థానాలకు రాకముందే మరికొంత మందిని నిబంధనలకు విరుద్ధంగా వారికి అనుకూలమైన పాఠశాలలకు సర్దుబాటు చే స్తూ ఉత్తర్వులివ్వడం చర్చకు దారితేస్తోంది. సర్దుబాటు చేసే ప్రక్రియలో జూనియర్ టీచర్లకు అవకాశం ఇవ్వాల్సి ఉండగా ప్రధానో పాధ్యాయులను పంపడం విశేషం. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపా ధ్యాయుల సంఖ్య ఆధారంగా సబ్జెక్టుల వారి గా క్రోడీకరించి సర్దుబాటు చేయాల్సి ఉన్నా రాజకీయ ఒత్తిళ్ల కారణంగా కొంతమందిని ఇప్పటికే




సర్దుబాటు చేయడంతో సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయిదీంతో అం తకుముందు పనిచేసిన పాఠశాల విద్యార్థు లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయా ఉపాధ్యాయ సంఘాల నేతలు విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. మరి కొంతమంది ఉపాధ్యా యులు కక్కుర్తి పడి ఆరోగ్యంగా ఉన్నప్పటికీ అనారోగ్యంగా ఉన్నట్లు తప్పుడు ధృవపత్రాలు కూడా సృష్టించి సర్దుబాటకు లైన్ క్లియర్ చేసుకుంటున్నట్లు విమర్శలు ఉన్నా యి. రియల్ ఎస్టేట్ ఇతర వ్యాపారాలు కొనసాగించడం కోసం అనుకూలమైన స్థానాల కు మార్పిడి కోసం ఈ దుస్సాహసాలకు ఒడిగడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి.మరి కొంతమంది టీచర్లు మరీ బద్ధకం ప్రదర్శి స్తూ ఆర్టీసీ బస్సు సౌకర్యం, హైదరాబాద్ వంటి నగరాలకు దగ్గరగా ఉన్న పాఠశాలకే వెళ్తామనే ధోరణిలో ప్రవర్తిస్తున్నారని చర్చ జరుగుతుంది. ఏజెన్సీ ప్రాంతాలు తాండ గ్రామాల్లో ఉన్న పాఠశాలలకు మాత్రం తర చూ ఆయా ఉపాధ్యాయులు డుమ్మా కొడుతూనే ఉన్నారని అయినా సంబంధిత పర్యవే క్షణ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెద్దకొత్తపల్లి మండలం గోవిందాయ పల్లి ప్రైమరీ స్కూల్ టీచర్ వంగూరు మం డలం ఎల్లమ్మ రంగాపూర్ పాఠశాలకు సర్దుబాటు సాకుతో బదిలీపై వెళ్లారు. పెద్దకొ త్తపల్లి మండలంలో పనిచేసే టీచర్ తెలకపల్లి మండలం లక్నారం గ్రామానికి బదిలీ అ య్యారు.తాడూరు మండలం ఇంద్రకల్ గ్రా మం నుండి వెల్దండ మండలానికి ఒకరు, కోడేరు మండలం పస్పుల గ్రామం నుండి హిందీ టీచర్ నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు, అచ్చంపేట జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నుండి ఇంగ్లీష్ టీచర్ నాగర్ కర్నూల్ జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలకు, సాతాపూర్ ప్రాథమిక పాఠశాల నుండి నాగర్ కర్నూల్ సంజయ్ నగర్ ప్రా థమిక పాఠశాలకు, కోడేరు మండలం ఎత్తం పాఠశాల నుండి ఓ పీఈటి వెల్దండ మండలంలోని పాఠశాలకు, బలాన్పల్లి నుండి చర్ల ఇటిక్యాల వంటి అనుకూల పాఠశాలలకు సర్దుబాటు సాకుతో బదిలీ అయ్యారు. వీటితోపాటు అచ్చంపేట మండలం చెన్నారం గ్రామంలోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఎంఈఓ కార్యాలయానికే పరి మితమయ్యాడని ప్రచారంలో ఉంది, కిష్ట తండాలో పనిచేయాల్సిన ఓ టీచర్ రియల్ ఎస్టేట్ వ్యాపారంలోనే శ్రద్ధ చూపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి, చేదురుభాయ్ త ండాలోని ఓ టీచర్ గత నాలుగేళ్లుగా రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితం కాగా ఇప్పటికీ ఆ పాఠశాలలో విధు లు నిర్వర్తిస్తున్నట్లు రికార్డులు నమోదు కావ డం వెనక ఆంతర్యం ఏంటని సర్వత్ర ప్రశ్న లు వ్యక్తమవుతున్నాయి.జటప్రోలు గ్రామ పాఠశాలకు ఫిజికల్ సైన్స్ టీచర్ అప్పుడప్పుడు విధుల్లో చేరుతున్నట్లు రికార్డులు నమోదు చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పేరుతో డిఈవో కార్యాలయానికే పరిమితమై తెర వెనుక డుమ్మా టీచర్లకు అక్రమ డిప్యూటేషన్లు చేస్తున్నట్లు ఆరోపణలు ఉ న్నాయి.ఇలాంటి బడి దొంగలు నేటికీ బడికి వెళ్లకుండానే నెల నెలా జీతం తీసుకుంటూ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం విద్యా వైద్యం ఉపాధి వంటి అంశాలపైనే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని చెప్తుంది. కానీ తెర వెనుక జరుగుతున్న ఇలాంటి డుమ్మా టీచర్ల బాగోతంపై శ్రద్ధ చూపకపోవడంతో విద్యార్థులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నారని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య కనుగుణంగా సర్దుబాటు చేయాలని ఇ చ్చిన ఆదేశాల మేరకు కొన్ని స్థానిక అవసరాలు ఉపాధ్యాయుల ఆరోగ్య సమ స్యల దృశ్య మానవతా దృక్పథంలో మాత్రమే కొన్ని సర్దుబాటు జరిగాయి. ఇతర వ్యాపకాలతో పాఠశాలకు డుమ్మా కొట్టే ఉపాధ్యాయులకు ఎట్టి పరిస్థితుల్లో స్థానచలనం జరగకుండా చూస్తాం. కేవలం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నే సర్దుబాటు చేస్తాం. బయోమెట్రిక్ విధానం అమల్లోకి తీసుకొస్తాం.

## ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ల వ్యవహారం

**- రూల్ ఆఫ్ రిజర్వేషన్లపై మంత్రుల కమిటీ సమావేశం**



**అమరావతి, జూలై18( వెలుతురు):**

ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై మంత్రుల కమిటీ సమావేశమైంది. శుక్రవారం నాడు వెలగపూడి సచివాలయంలో మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గుమ్మడి సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఉన్నతాధికారులు సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరు, పలు కేసుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులపైనా సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశంపై మరొకసారి సమావేశం కావాలని మంత్రుల కమిటీ- నిర్ణయించింది. ఈ అంశంపై మరింత అధ్యయనం చేసి ఎవరికి ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకుంటామని మంత్రుల కమిటీ తెలిపింది.

## వెలవెలబోతున్న సోషల్ మీడియా

- ఫాఫం...రేవంత్

**హైదరాబాద్, జూలై18( వెలుతురు):**

మీ కష్టం పగోడికి కూడా రావద్దు సీఎం సార్.. ఎంత పాపం ఇదీ.. మరీ ఇంత ఘోరమా.. దేన్నైతే ఆయుధంగా మలిచి బీఆర్ఎస్ ను గద్దెదించాడో అదే ఆయుధంతో ఇప్పుడు బీఆర్ఎస్ కొడుతుంటే పాపం రేవంత్ రెడ్డి ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు.. తట్టుకోలేకపోతున్నాడు. వేదికలపై ఇదే చెప్పుకొని బాధపడుతున్నాడు.సాధారణంగా అధికారంలో ఉంటే కొండంత బలం ఉంటుంది. ఆ బలంతో ఏమైనా చేయవచ్చు. ఈ కారు రేసింగ్ లో కేటీఆర్ ను జైలుకు పంపే సదావకాశం వచ్చినా రేవంత్ ఆ ధైర్యం చేయలేదు. ఎందుకంటే దాని వల్ల నష్టమే తప్ప లాభం లేదని స్వయంగా జైలుకెళ్లి సీఎం అయిన రేవంత్ కు విషయం బాగా తెలుసు. సానుభూతితో కేటీఆర్ తన ప్రభుత్వానికి ఎసరు పెడుతాడని తెలుసు. అందుకే కేసీఆర్, కేటీఆర్ ల విషయంలో రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందడుగు వేయడం లేదు.ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వ్యూహకర్త ఐడియాలజీతో సోషల్ మీడియా ద్వారా యుద్ధం చేసి గెలిచాడు రేవంత్ రెడ్డి. కేసీఆర్ ను గద్దెదింపడంలో ఇదే సోషల్ మీడియా కాంగ్రెస్ కు పాశుపతాస్త్రమైంది. ఎంతలా అంటే.. ఇన్ని సంక్షేమ పథకాలు పంచే బదులు ఓ 30 యూట్యూబ్ చానెల్స్ ను, సోషల్ మీడియాలను పెట్టుకుంటే మేం గెలిచే వాళ్లం అని స్వయంగా కేటీఆర్ అన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.అందుకే ఓడిపోగానే కేసీఆర్ చేసిన మొదటి పని.. చిన్నా చితక జర్నలిస్టులందరినీ చేరదేరి వారితో సోషల్ మీడియా సైన్యాన్ని తయారు చేసి రేవంత్ రెడ్డి మీదకు వదిలారు. వారు తెలంగాణలో చీమ చిటుక్కుమన్నా.. రేవంత్ కు అంటగట్టి నానా యాగీ చేస్తున్నారు.ఎంత కంట్రోల్ చేద్దామన్నా ఇది రేవంత్ చేయి దాటిపోయింది. అప్పట్లో మహబూబ్ నగర్ లో రైతులపై అఘాయిత్యం కానీ.. హైడ్రా కూల్చివేతలు.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బుల్డోజర్ తవ్వకాలు ఇలా మొత్తం రేవంత్ ఇమేజ్ ను జాతీయ స్థాయిలో డ్యామేజ్ చేయించడంలో కేటీఆర్ సక్సెస్ అయ్యారు.ఇప్పుడు ఏకంగా తెలంగాణలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉండగానే.. ఆయనకే వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి A-Z అవినీతి పేరిట హోర్డింగులు పెట్టించి కాంగ్రెస్ ప్రభుత్వం పరవు తీస్తున్నారంటే బీఆర్ఎస్ క్యాంపెయిన్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. బీఆర్ఎస్ సోషల్ దెబ్బకు కాంగ్రెస్ విలవిలలాడుతోంది. రేవంత్ రెడ్డికి తలబొప్పి కడుతోంది. 'ఫాఫం రేవంత్ రెడ్డి' అని బిత్తిరి సత్తి భాషలో వాపోవడం తప్ప మనం చేసేది ఏమీ లేదు..

## మహారాష్ట్రలోకి తెలంగాణ గ్రామాలు



**అదిలాబాద్, జూలై18( వెలుతురు):**

నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో దాదాపు 13 ఏళ్లు పోరాడిన తెలంగాణ సమాజం చివరకు 2014లో ప్రత్యేక రాష్ట్రం సాధించుకుంది. రాష్ట్ర విభజన సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు గ్రామాలను ఏపీలో కలిపేశారు. 11 ఏళ్లు గడిచినా ఆ ఏడు గ్రామాల ప్రజలు ఇప్పటికీ తమను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతున్నారు. తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇందుకోసం ఎలాంటి ప్రయత్నం చేయలేదు. ఇప్పుడు అధికారం పోగానే మళ్లీ ఏడు గ్రామాలను తెలంగాణలో కలపాలని కోరుతోంది. ఇక ఇప్పుడు మరో 14 గ్రామాలను లాక్కునేందుకు మహారాష్ట్రలోని బీజేపీ సర్కార్ పావులు కదుపుతోంది.తెలంగాణలోని రజురా, జివాటి తాలూకాల్లో ఉన్న 14 గ్రామాలను మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో విలీనం చేసే ప్రక్రియను మహారాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. మహారాష్ట్ర రెవెన్యూ మంత్రి చంద్రశేఖర్ బవన్కులే ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ గ్రామాలు దీర్ఘకాలంగా సరిహద్దు వివాదంలో ఉన్నాయి. ఈ నిర్ణయం ఈ సమస్యను పరిష్కరించడంలో కీలకమైన అడుగుగా భావిస్తున్నారు. ఈ 14 గ్రామాల ప్రజలు తమను ఎప్పటి నుంచో మహారాష్ట్రలో విలీనం చేయాలని కోరుతున్నారట. జమాబందీ రికార్డుల ప్రకారం, ఈ గ్రామాలు మహారాష్ట్ర భూభాగంలోనే ఉన్నట్లు చూపుతున్నాయని మహారాష్ట్ర మంత్రి బవన్కులే తెలిపారు. ఈ గ్రామాలు ప్రస్తుతం తెలంగాణ, మహారాష్ట్ర రెండు రాష్ట్రాల ఓటరు జాబితాలో ఉన్నాయి. దీని వల్ల గ్రామస్తులు రెండు రాష్ట్రాల నుంచి ప్రయోజనాలు పొందుతున్నారు.ఈ గ్రామాలు 1956 నుంచి మహారాష్ట్ర, తెలంగాణ (గతంలో ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా) మధ్య 80 చదరపు కిలోమీటర్ల వివాదాస్పద భూభాగంలో ఉన్నాయి. ఈ సమస్య సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది, కానీ గ్రామస్తులు రెండు రాష్ట్రాల నుంచిప్రయోజనాలు పొందుతూ రెండు రాష్ట్రాల గుర్తింపును కలిగి ఉన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ విలీన నిర్ణయాన్ని సమర్థించారు. ఇది దీర్ఘకాల సమస్యకు పరిష్కారం కాగలదని భావిస్తున్నారు.ఈ గ్రామాల్లోని జనాభా ప్రధానంగా మరాఠీ మాట్లాడే ఎస్సీ సామాజిక వర్గాలవారు. 1970%-%71 నుంచి మహారాష్ట్రలోని నాందేడ్, పర్భణీ, జల్నా జిల్లాల నుంచి వలస వచ్చిన కొంతమంది ముస్లింలు ఉన్నారు. ఈ విలీనం వారి అడ్మినిస్ట్రేటివ్ సమస్యలను పరిష్కరించి, భూమి హక్కులను స్థిరీకరించడంతోపాటు రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావాలని మహారాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే తెలంగాణ ప్రజలు మాత్రం కేంద్రంలో, మహారాష్ట్రలో అధికారంలో ఉన్నామని మా గ్రామాలను లాక్కుంటారా.. ఏమిటీ అరాచకం అని ప్రశ్నిస్తున్నారు.

# ఏఐ సాయంతో రైల్వేల్లో సీసీటీవీలు

**ముంబై, జూలై18( వెలుతురు):**

రైలు ప్రయాణం తక్కువ ఖర్చుతోపాటు సుఖవంతమైన ప్రయాణాన్ని కూడా అందిస్తుంది. ఇక దూర ప్రాంతాలకు వెళ్లేవారికి రైలు ప్రయాణం చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. అందుకే కొన్ని రూట్లలో నెలలకు ముందే టికెట్లు బుక్ చేసుకుంటూ ఉంటారు. అయితే రైలు ప్రయాణాల్లో కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. రైలు ప్రయాణాల్లో దొంగతనాలు, దోపిడీలు, హత్యలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు.. రైల్వే శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి రైళ్లలో కెమెరాలు బిగించి.. ఏం జరుగుతుందో తెలుసుకోనుంది. ఇంతకీ ఈ కెమెరాలు ఎక్కడ బిగిస్తారు. వాటి వల్ల ప్రయాణికుల ప్రైవసీకి భంగం కలగకుండా ఎలా చర్యలు తీసుకుంటారుభారతీయ రైల్వేలు రోజురోజుకూ సరికొత్తగా మారిపోతున్నాయి. అత్యాధునిక రైళ్లు, రైలు మార్గాల విస్తరణ, చీనాబ్ లాంటి ప్రపంచంలోనే ఎత్తైన బ్రిడ్జి నిర్మాణం, ప్రయాణికుల సౌకర్యం కోసం ఎన్నో చర్యలను రైల్వే శాఖ చేపడుతూనే ఉంది. అదే సమయంలో రైలు ప్రమాదాలను తగ్గించేందుకు.. కవచ్ లాంటి టెక్నాలజీని ప్రవేశపెట్టింది. రైల్వే ఆధునీకరణ వైపు అడుగులు పెడుతున్నప్పటికీ.. కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. రైళ్లలో దొంగతనాలు, దోపిడీలు, హత్యలు, పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వ్యక్తులు, టికెట్ లేకుండా ప్రయాణించేవారు.. ప్రయాణికులను భయాందోళనకు గురి చేస్తున్నారు. మరీ ముఖ్యంగా ఒంటరిగా ప్రయాణించే మహిళలు, యువతులు.. ఇలాంటి ఘటనలపై ఫిర్యాదులు చేయడం.. ప్రయాణికుల భద్రతకు సవాల్ విసురుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రైలు ప్రయాణికుల భద్రతకు రైల్వే శాఖ చర్యలు చేపట్టింది. దేశవ్యాప్తంగా రైళ్లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి.. భద్రతను పటిష్ఠం చేసి, ప్రయాణికులకు మెరుగైన ప్రయాణాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 10 ఏళ్లలో రైల్వే శాఖ ఎంత అప్‌డేట్ అయిందో, అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఎలా దూసుకెళ్తుందో మనం చూస్తూనే ఉన్నాం. ఇప్పటికే వందే భారత్ రైళ్లు.. సూపర్ సక్సెస్ కాగా.. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైళ్లు కూడా పరుగులు పెట్టనున్నాయి. మరోవైపు.. బుల్లెట్ రైలు ప్రాజెక్టు కూడా శరవేగంగా పూర్తి చేసుకునేందుకు సిద్ధం అవుతోంది. ఈ నేపథ్యంలోనే రైల్వే వ్యవస్థలోనే మరో విప్లవాత్మక మార్పుకు సిద్ధం అవుతోంది. రైళ్లలో సీసీటీవీ కెమెరాలను అమర్చాలని కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని.. ఈ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది.



### 3.86 లక్షల కెమెరాలు

రైల్వే ప్రయాణికుల భద్రతను పెంచడంలో భాగంగా.. దేశంలోని అన్ని ప్యాసింజర్ కోచ్‌లు, లోకోమోటివ్‌లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మొత్తం 74 వేల కోచ్‌లు, 15 వేల లోకోమోటివ్‌లలో ఈ కెమెరాలను అమర్చనున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం సుమారు 3.86 లక్షల సీసీ కెమెరాలు అవసరం అవుతాయని తెలిపింది. ఈ ప్రతిపాదనకు కేంద్ర రైల్వే సహాయ మంత్రి రవణీత్ సింగ్ బిట్టు ఆమోదం తెలిపారు.రైల్వే మంత్రిత్వ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ప్యాసింజర్ కోచ్‌లలో సీసీటీవీ కెమెరాలను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయగా.. అందులో మంచి ఫలితాలు రావడంతో.. దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రైళ్లలో కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల.. రైలు ప్రయాణికులకు మరింత భద్రత అందించవచ్చని సంబంధిత అధికారులు వెల్లడించారు. రైళ్లలో దుండగులు, కొన్ని ముఠాలు అమాయక ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతున్నాయని.. కెమెరాలు ఏర్పాటుతో అలాంటి ఘటనలు తగ్గించవచ్చని రైల్వే మంత్రిత్వ శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది.సాధారణంగా రైలు ప్రయాణం అంటేనే.. ఎక్కడ నుంచో ఎక్కడికి వెళ్లేవాళ్లు ఎక్కుతూ ఉంటారు. ఏ స్టేషన్‌లో ఎక్కుతారో ఏ స్టేషన్‌లో దిగుతారో పక్కవారికి అస్సలు తెలియదు. అందులో సాధారణ ప్రయాణికులతోపాటు దొంగలు, కిడ్నాప్ ముఠాలు, దోపిడీదారులు, హంతకులు, డ్రగ్స్ సేవించేవారు, ఆల్కహాల్ సేవించేవారు, పొగ తాగేవారు ఉంటారు. ఇలాంటి వాళ్ల వల్ల మిగిలిన ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయి. రాత్రివేళల్లో ప్రయాణికులు అంతా నిద్రపోతున్న సమయంలో దొంగతనాలు చేస్తారు. మెడలో ఉన్న గొలుసులు లాగేసుకుపోతారు. అడ్డగిస్తే.. హతమార్చేందుకు కూడా వెనుకాడని వారు ఉంటారు. ఇలాంటి ఘటనలను ఎంతో కొంత అడ్డుకోవడానికి ఈ సీసీటీవీల ఏర్పాటు ఉపయోగపడుతుందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.రైళ్లలో కెమెరాలు ఏర్పాటు చేస్తామని రైల్వే శాఖ చేసిన ప్రకటనతో తమ ప్రైవసీకి భంగం కలుగుతుందని కొందరు ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రయాణికుల గోప్యతకు ఎలాంటి భంగం కలగదని తేల్చి చెప్పింది. ప్రయాణికుల ప్రైవసీని దృష్టిలో పెట్టుకుని.. సీసీ కెమెరాలు ఎక్కడ ఏర్పాటు చేయాలి అనేది నిర్ణయించినట్లు తెలిపింది. బోగీ డోర్ల వద్ద ఉన్న ప్రయాణికులు రాకపోకలు సాగించే ప్రాంతంలో మాత్రమే కెమెరాలను ఏర్పాటు చేస్తామని రైల్వే మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.ప్రతి ప్యాసింజర్ కోచ్‌లో మొత్తం 4 డోమ్ టైప్ సీసీ కెమెరాలు అమర్చనున్నారు. బోగికి ఇరువైపుల ఉన్న ఎంట్రీల వద్ద రెండు చొప్పున ఏర్పాటు చేయనున్నారు. ఇక లోకోమోటివ్‌లకు మొత్తం 6 కెమెరాలు బిగించనున్నారు. ముందు, వెనుక, రెండు వైపులా ఒక్కొక్కటి చొప్పున కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. వీటితోపాటు లోకోలోని ప్రతి క్యాబ్ (ముందు, వెనుక) ఒక డోమ్ సీసీ కెమెరా సహా 2 డెస్క్ మౌంటెడ్ [illegible] అమర్చనున్నారు.రైల్వే శాఖ ఏర్పాటు చేయనున్న సీసీటీవీ కెమెరాలు అత్యాధునిక టెక్నాలజీ కలిగి ఉండనున్నాయి. హై క్వాలిటీ గల కెమెరాలు, ఇతర పరికరాలను మాత్రమే వినియోగించాలని.. రైల్వే బోర్డు సీనియర్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో.. కేంద్రమంత్రి రవణీత్ సింగ్ బిట్టు సూచించారు. రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించడమే కాకుండా.. రైలు గంటకు 100 కిలోమీటర్లకు పైగా వేగంతో వెళ్తున్నా.. కెమెరాలు రికార్డ్ అయ్యేలా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఇండియాఏఐ మిషన్‌తో కలిసి సీసీటీవీ కెమెరాల ద్వారా సేకరించిన డేటాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించాలని కేంద్రమంత్రి సూచించారు. రైళ్లలో అనుమానాస్పద కదలికలను ఆటోమేటిక్‌గా గుర్తించడం, రియల్ టైమ్ హెచ్చరికలు చేయడం, ప్రయాణికుల రద్దీని విశ్లేషించడం వంటి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఏఐ ఉపయోగపడుతుందని తెలిపారు.రైళ్లలో లక్షలాది సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం భారీ ఖర్చుతో కూడుకున్న పని అని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ మొత్తం ప్రాజెక్టుకు సుమారు రూ.8,300 కోట్ల నుంచి రూ.12,500 కోట్ల మధ్య ఖర్చవుతుందని తెలుస్తోంది. ఈ కెమెరాల ఏర్పాటులో 3.86 లక్షల సీసీటీవీలు మాత్రమే కాకుండా వాటికి సంబంధించిన పూర్తి పరికరాలు, వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయిన డేటాను నిల్వ చేసేందుకు వ్యవస్థలు.. కమాండ్ కంట్రోల్ సెంటర్లు, వీడియో అనలిటిక్స్ సాఫ్ట్‌వేర్, సైబర్ సెక్యూరిటీ టూల్స్, వీటన్నింటి మెయింటెనెన్స్ ఉండాలి.ప్రయాణికుల భద్రత, సౌకర్యవంతమైన ప్రయాణం కోసం రైల్వే శాఖ ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే దేశవ్యాప్తంగా ఉన్న రైళ్లలో సీసీటీవీలు ఏర్పాటు చేయడం భద్రతపరంగా ప్రయాణికులకు మరింత ధైర్యం కలగనుంది. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించుకుంటూ.. ప్రయాణికుల ప్రైవసీకి భంగం కలగకుండానే రక్షణ కల్పిస్తామని రైల్వే శాఖ హామీ ఇస్తోంది. రైల్వే శాఖ తీసుకున్న ఈ నిర్ణయం.. అభినందించదగిందే కదూ!

# దేశంలో కొత్తగా 200 చమురు బావులు

**జైపూర్ జూలై18( వెలుతురు):**

భారత్.. ప్రపంచంలో ఎక్కువ చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో మూడోస్థానంలో ఉంది. దేశ అవసరాల్లో కేవలం 15 శాతం మాత్రమే భారత్‌లో ఉత్పత్తి అవుతోంది. 85 శాతం గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. అయితే ఉక్రెయిన్-రష్యా యుద్ధం నేపథ్యంలో రష్యా క్రూడ్ ఆయిల్‌ను భారత్‌కు చౌకగా సరఫరా చేస్తోంది. దీనికి చెక్ పెట్టేందుకు అమెరికా, నాటో, గల్ఫ్ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. రష్యా ఆయిల్ కొనుగోలు చేస్తే భారత్‌పై వంద శాతం సుంకాలు విధిస్తామని అమెరికా, నాటో తాజాగా హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అమెరికాతోపాటు, గల్ఫ్ దేశాలకు షాక్ ఇచ్చేలా భారత్ ప్రణాళికా రూపొందించింది. రాజస్థాన్‌లోని బాడ్‌మేర్-సాంచోర్ ప్రాంతంలో చమురు నిల్వల ఆవిష్కరణ భారత ఇంధన రంగంలో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. థార్ ఎడారిలో గుర్తించిన ఈ నిల్వలు దేశ ఇంధన స్వావలంబన లక్ష్యానికి ఊతం ఇవ్వనున్నాయి. రాజస్థాన్‌లోని బాడ్‌మేర్ బేసిన్ భారతదేశంలో అతిపెద్ద ఆన్‌షోర్ చమురు క్షేత్రాలలో ఒకటి. 2004లో గుర్తించిన మంగళ, భాగ్యం, ఐశ్వర్య క్షేత్రాలు 2009 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాయి. ఈ క్షేత్రాలు




దేశంలోని మొత్తం క్రూడ్ ఆయిల్ ఉత్పత్తిలో సుమారు 29% తీరుస్తున్నాయి. 2022లో రాజస్థాన్ నుంచి 5.9 మిలియన్ మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి అయింది. అయితే 2023 నాటికి ఈ మొత్తం 3.9 మిలియన్ టన్నులకు తగ్గింది. ఈ క్షీణత సహజంగా ఉన్న క్షేత్రాల నీటిపారుదల వల్ల సంభవించింది. 2022లో వేదాంత సంస్థ 2017/1 బ్లాక్‌లో దుర్గా-1 అనే చమురు నిల్వను గుర్తించింది. అయితే, దీని వాణిజ్య సాధ్యత ఇంకా పరీక్షలో ఉంది.తాజాగా బాడ్‌మేర్ బేసిన్‌లో 200 కొత్త చమురు బావుల తవ్వకం చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. ఈమేరకు వేదాంత సంస్థకు చెంది టైర్ సంస్థ ముందుకు వచ్చింది. ఇందుకోసం ప్రణాళిక సిద్ధమైంది. త్వరలోనే బావుల తవ్వకం ప్రారంభించే అవకాశం ఉంది. ఇందుకు అమెరికా, కెనడా, రష్యా, ఆస్ట్రేలియాకు చెందిన సంస్థలు భారీ ఎక్విప్ మెంట్ తో భారత్‌కు రానున్నాయి. రష్యా ఆయిల్ సరఫరాను అడ్డుకునేందుకు అమెరికా, నాటో దేశాలు ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో 200 బావుల్లో క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి జరిగితే మన దేశ అవసరాలకు పోనూ ఇంకా మిగిలే అవకాశం కూడా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. అప్పుడు భారత్ కూడా గల్ఫ్ దేశాల తరహాలో ఎగుమతి చేసే అవకాశం ఉంది. పెట్రో ధరలు తగ్గి దేశ ఆర్థికవృద్ధి కానుంది. సామాన్యులకు ఇదో గొప్ప ఊరట.. ఆర్థిక స్వావలంబనకు దోహదపడనుంది. అదే జరిగితే గల్ఫ్ దేశాలు నమ్మకమైన అతిపెద్ద దిగుమతిదారును కోల్పోవడంతోపాటు, పోటీదారును ఎదుర్కొనే ప్రమాదం ఉంది. అమెరికా, నాటో సహా పాశ్చాత్య దేశాల బెదిరింపులకు భారత్ భయపడాల్సిన అవసరం అగత్యం ఉండదు.

## తెరపైకి కచ్చా తీవు...

**చెన్నై, జూలై18( వెలుతురు):**

కచ్చతీవు ద్వీపం.. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో.. ఇది చర్చనీయాంశమైంది. దీనిపై రాజకీయ రగడ జరిగింది. ఈ చిన్న ద్వీపం.. భారత్%-%శ్రీలంక మధ్య పాక్ జలసంధిలో ఉంది, తమిళనాడు జాలర్లకు జీవనాధారంగా ఉండడమే కాక, దశాబ్దాలుగా రాజకీయ వివాదంగా కొనసాగుతోంది. 1974లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ద్వీపాన్ని శ్రీలంకకు అప్పగించడం తమిళనాడులో అసంతృప్తిని రేకెత్తించింది. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ ఈ అంశాన్ని మళ్లీ లేవనెత్తడం, కేంద్రం దీనిని రాజకీయం చేస్తోందని ఆరోపించడం ఈ సమస్య యొక్క సంక్లిష్టతను తెలియజేస్తుంది.కచ్చతీవు ద్వీపం తమిళనాడులోని రామేశ్వరం నుంచి 10 నాటికల్ మైళు, శ్రీలంకలోని జాఫ్నా నుంచి 10.5 నాటికల్ మైళ్ల దూరంలో పాక్ జలసంధిలో ఉంది. 1.7 కిలోమీటర్ల పొడవు, 300 మీటర్ల వెడల్పు కలిగిన ఈ ద్వీపంలో శాశ్వత నివాసితులు లేరు, కానీ సెయింట్ ఆంథోనీ చర్చి ఉంది, ఇక్కడ జరిగే వార్షిక ఉత్సవాలలో తమిళనాడు జాలర్లు పాల్గొంటారు. ఈ ద్వీపం చుట్టూ ఉన్న సముద్రంలో మత్స్య సంపద సమృద్ధిగా ఉండటంతో తమిళ జాలర్లకు ఇది ఆర్థికంగా కీలకమైన ప్రాంతం.1974లో భారత ప్రధాని ఇందిరా గాంధీ, శ్రీలంక అధ్యక్షురాలు సిరిమావో బండారనాయకే మధ్య జరిగిన ఒప్పందం ద్వారా కచ్చతీవు ద్వీపం శ్రీలంకకు అప్పగించబడింది. ఈ ఒప్పందం ప్రకారం, తమిళనాడు జాలర్లు ఈ ద్వీపంలో చేపలు పట్టడం, చర్చి ఉత్సవాలలో






పాల్గొనడం కొనసాగించవచ్చని నిర్ధారించబడింది. అయితే, 1976లో శ్రీలంక మరో ఒప్పందం ద్వారా సముద్ర సరిహద్దులను విభజించి, తమ ప్రాంతంలో భారత జాలర్ల చేపల వేటను నిషేధించడం సమస్యలకు దారితీసింది. 1976 ఒప్పందం తర్వాత, శ్రీలంక నౌకాదళం తమిళ జాలర్లపై దాడులు, అరెస్టులు, వారి బోట్లను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడుతోంది. ఈ దాడుల వల్ల తమిళ జాలర్లు ఆర్థికంగా నష్టపోతున్నారు, రూ. లక్షల విలువైన పడవలు నాశనమవుతున్నాయి. ఈ పరిస్థితి తమిళనాడు జాలర్లలో అసంతృప్తిని పెంచింది, ఇది రాజకీయంగా సున్నితమైన అంశంగా మారింది. కచ్చతీవు ద్వీపం తమిళ జాలర్లకు కేవలం ఆర్థిక వనరు మాత్రమే కాదు, సాంస్కృతిక మరియు భావోద్వేగ సంబంధం కూడా కలిగి ఉంది.ప్రధాని నరేంద్ర మోదీ 1974లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా కచ్చతీవును శ్రీలంకకు అప్పగించిందని ఆరోపించారు. ఈ నిర్ణయం భారత జాలర్ల హక్కులను కాపాడలేకపోయిందని, దీని వల్ల తమిళనాడు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కచ్చతీవును తిరిగి స్వాధీనం చేసుకోవాలని కేంద్రాన్ని కోరారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి ఏమీ చేయలేదని, దీనిని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగిస్తోందని ఆరోపించారు.న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, భారత భూభాగాన్ని పార్లమెంటు ఆమోదం లేకుండా అప్పగించడం చట్టవిరుద్ధం. ఈ వాదన కచ్చతీవు ఒప్పందం యొక్క చెల్లుబాటుపై ప్రశ్నలను లేవనెత్తుతుంది. కచ్చతీవును తిరిగి స్వాధీనం చేసుకోవడం భారత్%-%శ్రీలంక ద్వైపాక్షిక సంబంధాలను ఒత్తిడికి గురిచేయవచ్చు. శ్రీలంక ఈ ద్వీపాన్ని తమ భూభాగంగా పరిగణిస్తోంది, దీనిపై చర్చలు సంక్లిష్టంగా ఉంటాయి. తమిళ జాలర్లపై శ్రీలంక నౌకాదళ దాడులను నివారించడానికి ఉభయ దేశాల మధ్య సమన్వయం అవసరం. జాలర్ల ఆర్థిక నష్టాలను తగ్గించడానికి తక్షణ చర్యలు అవసరం. అయితే తమిళనాడులో ఈ అంశం ప్రతి ఎన్నికల్లో కీలకంగా మారుతోంది, ఇది కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉద్రిక్తతలను పెంచుతోంది.

# సప్త లోకాలను దాటుకుంటూ పోయాం

## సత్యలోకం నుంచే విశ్వంభర మొదలు స్టోరీలైన్ చెప్పేసిన దర్శకుడు వశిష్ట

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ చెప్పేశారు. మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటి వరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచినవిధంగా వాళు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం.. ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?' అనేదే ఈ సినిమా కథ అని దర్శకుడు వివరించారు. ప్రస్తుతం ఈ విషయాన్ని చిరు అభిమానులతో పాటు సినీ ప్రియులు షేర్ చేస్తున్నారు. వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు కథను వివరించారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయి. ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్నదే తపనతో పనిచేస్తున్నట్లు- వశిష్ఠ ఇప్పటికే తెలిపారు. వీఎఫ్ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని చిరంజీవిని ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారని అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష, ఆషికా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే వీరిద్దరితో పాటు- నాగిని సీరియల్‌తో ఆకట్టుకున్న నటి మౌనీరాయ్‌తోనూ చిరు స్టెపులు వేయనున్నట్లు- సమాచారం. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు నాగినితో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై అధికారిక ప్రకటన కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.



## 8న విడుదలవుతున్న బకాసుర రెస్టారెంట్

తెలుగు సినీ ప్రియులకు ఈ ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ ప్రత్యేక విందు సిద్ధమవుతోంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ మంచి విందు భోజనం ఆరగించిన అనుభూతి కలుగుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తన నటన, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష -టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.




## cinema

### సార్ మేడమ్‌గా వస్తున్న నిత్యా, విజయ్ సేతుపతి

తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. తెలుగులో ఈ సినిమాను సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.




# రామయణంలో సీతగా సాయిపల్లవి

## గ్లామర్ పాత్రలకు దూరంగా ఉన్నందునే ఎంపిక

భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు- వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్యమానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నారు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభైశాతం చిత్రీకరణ పూర్తయింది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టె-క్నాలజీతో తెరపైకి తీసుకురాబోతున్నారు మేకర్స్. 2026 దీపావళి కానుకగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు. ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, -టె-క్నికల్ టీ-మ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇటీ-వల చిత్ర యూనిట్ కీలక విషయాలు వెల్లడించింది. ఇందులో ముఖ్యంగా రణ్‌బీర్ కపూర్ మరియు సాయిపల్లవి ఎంపికపై ఆసక్తికర విషయాలు తెలియజేశారు. రణ్‌బీర్‌ను రాముడిగా తీసుకోవడం వెనుక కారణం ఆయనలో ఉన్న అద్భుత నటనా నైపుణ్యం, సహజమైన ప్రశాంతత, ఆత్మవిశ్వాసం. రాముడి పాత్రక ఆయన సరిపోయాడని మేకర్స్ తెలిపారు. సాయిపల్లవిని సీతాదేవిగా ఎంపిక చేయడం వెనుక కారణం ఏంటంటే ఆమె గ్లామర్ పాత్రలకి దూరంగా ఉండటం, అందం కోసం ఎలాంటి సర్జరీలు చేయించుకోకపోవడం వంటి కారణాలే ప్రధానమని చెప్పారు. కృత్రిమ అందంకన్నా సహజత్వమే పెద్దదని, ఆమె రూపం ఆ పాత్రను నమ్మదగినదిగా చేస్తుందని పేర్కొన్నారు. రెండు పార్ట్‌లుగా రూపొందుతున్న రామాయణ మొదటి భాగం 2026లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుంది అని ఇప్పటికే నిర్మాతలు ప్రకటించారు. 'రామాయణ' కోసం దేశం మొత్తం ఎదురు చూస్తోంది. పాత్రల ఎంపిక, కథా నిర్మాణం, టెక్నికల్ డిపార్ట్‌మెంట్ పై భారీ నమ్మకం నెలకొంది.



# గ్రామీణ నేపథ్యంతో వచ్చిన... కొత్తపల్లిలో ఒకప్పుడు మూవీ

అప్పుడప్పుడూ పరిమిత వ్యయంతో రూపొందుతున్న సినిమాలూ విడుదలై అదృష్టాన్ని పరీక్షించుకుంటూ ఉంటాయి. వినూత్నమైన కథలే వీటి బలం. ఆ తరహాలో పరిమిత వ్యయంతో రూపొందిన సినిమానే 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాల నిర్మాణం వెనక ఉన్న ప్రవీణ పరుచూరి... మెగాఫోన్ చేతపట్టి ఈ సినిమాని తెరకెక్కించారు. రామకృష్ణ (మనోజ్ చం) ఇంటర్ వరకూ చదువుకున్న కుర్రాడు. కొత్తపల్లిలో అందరికీ వడ్డీలకు అప్పులు ఇచ్చే అప్పన్న (రవీంద్ర విజయ్) దగ్గర సహాయకుడిగా పనిచేస్తుంటాడు. ప్రత్యేకంగా రికార్డింగ్ డాన్స్ స్టూడియో కూడా ఉంటుంది. ఊరి పెద్ద అయిన రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌని) అంటే రామకృష్ణకు ఇష్టం. తన ప్రేమకి సాయం చేయాలని... తామిద్దరినీ కలపాలని సావిత్రి స్నేహితురాలైన అందం అలియాస్ ఆదిలక్ష్మి (ఉషా బోనె)ని కోరతాడు. ఆ విషయం గురించే ఊళ్లోని గడ్డి వాము దగ్గర కలిసి మాట్లాడుతుండగా కథ అడ్డం తిరుగుతుంది. రామకృష్ణకీ, అందంకీ మధ్య సంబంధం ఉందని, ఇద్దరికీ పెళ్లి చేయాలని పంచాయతీ తీర్మానం చేస్తుంది. అందంతో పెళ్లికి ఏమాత్రం ఇష్టపడని రామకృష్ణ ఏం చేశాడు? తాను ప్రేమించింది సావిత్రినని చెప్పాడా, లేదా? రామకృష్ణకి ఈ విషయంలో సాయం చేసేందుకు వచ్చిన వ్యక్తి ఎవరు? వడ్డీలకి అప్పులు ఇస్తూ జలగలా పీల్చిన అప్పన్న ఊరి జనాలకి దేవుడు ఎలా అయ్యాడు? తదితర విషయాలు తెలియాల సమాహారంగా కథ నడుస్తుంది. గ్రామాల్లోని సామాజిక, రాజకీయ స్థితిగతులు, విశ్వాసాల్ని ప్రతిబింబిస్తూ సాగే కథ ఇది. వ్యంగ్యం, సామాజిక వ్యాఖ్యానం ఇందులో కీలకం. గ్రామీణ నేపథ్యం, అక్కడ అమాయకత్వం నింపుకొన్న పాత్రలు, అవి పండించే స్వచ్ఛమైన హాస్యం, డ్రామా చాలావరకూ సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. దేవుడంటే నిజమో, అబద్ధమో కాదు... నమ్మకం అని చెప్పిన తీరు, సృష్టించడమే కాదు, నాశనం చేయడం కూడా కష్టమే అని అని చెప్పిన వైనం ఆలోచింపజేస్తుంది. చాలావరకూ నిజాయతీగా చేసిన ఓ మంచి ప్రయత్నం అనిపిస్తుందీ సినిమా. అయితే చెప్పాలనుకున్న విషయాన్ని గాఢంగా, లోతుగా చెప్పడంలోనే తడబాటు కనిపించింది. అటు హాస్యానికి, ఇటు- సామాజికాంశాలకు సమన్యాయం చేయలేకపోయింది. ప్రథమార్ధం అంతా ఊరినీ, అందులోని పాత్రల్ని పరిచయం చేస్తూ సరదాసరదాగా సాగుతుంది. గడ్డివాము దగ్గర వ్యవహారం, విరామానికి ముందు సన్నివేశాలతో కథలో చోటు- చేసుకునే మలుపులు సినిమాని ఆసక్తికరంగా మార్చేస్తాయి. ద్వితీయార్ధంలో తాత్వికత ఎక్కువగా కనిపిస్తుంది.

హాస్యం పాళ్లు తగ్గడం, కథ ఓ థ్రిల్లర్‌గా మలుపు తిరగడం, అవి వాస్తవికతకి దగ్గరగా లేకపోవడంతో సినిమా గాడి తప్పినట్టుగా అనిపిస్తుంది. అప్పన్నని దేవుడిగా మార్చే సన్నివేశాలు, నమ్మకాన్ని నాశనం చేయాలని కథానాయకుడు చేసే ప్రయత్నాలు, అవి బెడిసికొట్టే వైనం సినిమాటిక్‌గా అనిపిస్తాయి. ప్రేక్షకుడి కాలక్షేపానికి మాత్రం లోటులేదు.




## ప్రముఖ తమిళ దర్శక నటుడు కన్నుమూత



కోలీవుడ్ లో విషాదం నెలకొంది. ప్రముఖ దర్శక నటుడు వేలు ప్రభాకరన్ కన్నుమూశారు. ఆయన వయసు 68 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న కన్నుమూశారు. ఆదివారం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతి పట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. 1980లో వచ్చిన 'ఇవర్గళ్ విత్యసామానవర్గళ్' చిత్రం ద్వారా సినిమాటోగ్రాఫర్‌గా పరిచయమయ్యారు. 'నాలయ మనిదన్' సినిమాతో దర్శకుడిగా మారారు. తన సినిమాల ద్వారా సున్నితమైన అంశాలను ఆయన టచ్ చేసేవారు. నటుడిగా కూడా ఆయన మెప్పించారు. పలు చిత్రాల్లో నటించారు. చివరగా గత ఏడాది విడుదలైన 'గజన' మూవీలో ఆయన కనిపించారు. 'కదల్ కాదై' సినిమాలో తనతో కలిసి నటించిన షిర్లే దాస్ ను ఆయన 2017లో రెండో పెళ్లి చేసుకున్నారు. దర్శకనటి జయాదేవి ఆయన మొదటి భార్య.

# స్థానిక సంస్థల బలోపేతానికి కృషి

**- వాటి నిధులను వాటికే ఖర్చుచేస్తాం: ఆనం**



**నెల్లూరు,జులై 18( వెలుతురు):**
కేంద్రం నుంచి రావల్సిన నిధులు వస్తున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల నిధులను వారికే కేటాయిస్తామని.. గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదని స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... సర్పంచ్‌లు జెడ్పీటీసీ, ఎంపీటీసీలు వారి ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. గతంలో సచివాలయాలు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలి వేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఇంటింటికీ వెళ్లి అధికారులు పంపిణీ చేశారని.. వాలెంటరీ వ్యవస్థ లేకుండానే అమలు చేశారని చెప్పుకొచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్‌లో 28 వేల కోట్లు- రూపాయలు ఇస్తామంటే, 2 వేల కోట్లు- కూడా గత ప్రభుత్వం వినియోగించు కోలేదని విమర్శించారు. తల్లికి వందనం కార్యక్రమంలో నిధులను తల్లి అకౌంట్‌లో జమ చేశారని తెలిపారు. మంత్రి లోకేష్ చిత్తశుద్ధిగా అమలు చేసిన తీరును అందరూ అభినందిస్తూ జెడ్పీ మీటింగ్‌లో అందరం తీర్మానం చేశామన్నారు. నాడు నేడులో భాగంగా జిల్లాలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవనాలను పూర్తి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# తప్పులను కప్పి పుచ్చుకునేందుకే విమర్శలు

**- అబద్ధాలే పునాదిగా పబ్బం గడుపుకునే యత్నం**


**- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పార్థసారథి**



**విశాఖపట్నం,జులై 18( వెలుతురు):**
గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం, పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టుల అంశంలో తప్పిదాలపై ప్రజల దృష్టి మరల్చడానికి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని మంత్రి పార్థసారథి విమర్శించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. అబద్ధాలే పునాదిగా చేసుకొని పబ్బం గడుపుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. కేవలం రాజకీయలబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని ఆయన విమర్శించారు.తమిళనాడులో పార్టీలు రాజకీయంగా విభేదించినా.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇక్కడ మాత్రం స్వార్థ పూరిత ప్రతిపక్ష ఉండటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత టీ-డీపీ ప్రభుత్వ హయాంలో 70 శాతం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసినా.. గత జగన్ సర్కారు ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు.జగన్.. ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడు.. దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.. అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి.. ఆ ప్రయోజనాలు రైతన్నలు పొందేలా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ బాధ్యత గల రాజకీయ నాయకుడిగా పనిచేయాలని ఆయన హితవు పలికారు. రప్పా.. రప్పా నరికేస్తు.. పొడి చేస్తాం అంటు-న్నారు.. పోలీసులు సక్రమంగా పనిచేయకూడదని, విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్నారు, పోలీసులుపై కించపరిచేలా మాట్లాడుతున్నారని మంత్రి విమర్శించారు. జగన్.. మీడియాను టిష్యూ పేపర్తో పోల్చారంటే.. మీడియాపై ఆయనకి ఎలాంటి గౌరవం ఉందో చూడండని మంత్రి అన్నారు. జగన్ కి ఏ వ్యవస్థ మీద గౌరవం లేదు.. ఈ రాష్ట్రానికి నిధులు, పెట్టు-బడుదారులు ఎవరూ రాకూడదని ఇలా చేస్తున్నారని మంత్రి చెప్పారు. ఈ విద్వేషాల్ని ప్రజలు గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి చెప్పుకొచ్చారు.

# భూముల కుంభకోణంలో లాలూకు చుక్కెదురు

**- విచారణ నిలిపివేయాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీం**



**న్యూఢిల్లీ,జులై 18( వెలుతురు):**
భూములకు ఉద్యోగాల కుంభకోణం లో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కు చుక్కెదురైంది. ఈ కేసులో ట్రయల్ కోర్టు విచారణను నిలిపివేసేలా ఢిల్లీ హైకోర్టుకు ఆదేశాలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఈ కేసు విచారణ యథాతథంగా కొనసాగ నుంది. ఇండియన్ రైల్వేస్ వెస్ట్ సెంట్రల్ జోన్ జబల్‌పూర్‌లో గ్రూప్-డి నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసు ఇది. 2004-2009 మధ్య లాలూ ప్రసాద్ రైల్వేశాఖ మంత్రిగా ఉన్నారు. ఉద్యోగాలకు ప్రతిగా అభ్యర్థులు లాలూ కుటు-ంబసభ్యులు, సన్నిహితులకు భూములు బదలాయించారని ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీల ఆరోపణగా ఉంది. ఈ క్రమంలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాల్సిందిగా లాలూ ప్రసాద్ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయితే అత్యున్నత న్యాయస్థానం ఇందుకు నిరాకరించింది. విచారణను త్వరతగతిన పూర్తి చేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టును న్యాయమూర్తులు ఎంఎం సుంద్రేష్, ఎన్.కోటీ-శ్వర్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టు ముందు జరుగుతున్న విచారణలో జోక్యం చేసుకోలేమని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రస్తుతానికి విచారణ కోర్టుకు లాలూ ప్రసాద్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. దీనికి ముందు, ఈ కేసులో ప్రత్యేక కోర్టు ముందున్న విచారణపై స్టే ఇచ్చేందుకు మే 29న ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 12కు వాయిదా వేసింది.

# వివాదరహితంగా నీటి సమస్యల పరిష్కారం

**- పెండిగ్ ప్రాజెక్టులు పూర్తి చేశాకనే బనకచర్లపై ఆలోచన**

**- ఇరు రాష్ట్రాల సిఎంలతో భేటీకి కేంద్రం చొరవ మంచిదే**

**- తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొడుతున్న బిఆర్ఎస్**

**- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**



**హైదరాబాద్,జూలై18( వెలుతురు):**
రాష్ట్రాలు వివాదరహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని సిపిఐ నేత నారాయణ తెలిపారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్రం సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, నీటి అంశాలను కావాలనే రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో బిఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని, తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడంలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు మానుకోవాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల అంశాన్నిఅనవసరంగా తెరపైకి తీసుకొచ్చారని దుయ్యబట్టారు. వెనకబడిన ప్రాంతాలకు నీరు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం సహాయం తీసుకోవాలని, కొంతమంది ప్రాంతీయ ధోరణితో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో బనకచర్ల ప్రాజెక్టు కంటే ముందు హంద్రీనీవా, వంశధార లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని నారాయణ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. తెలుగు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై చర్చించడం శుభ పరిణామమని అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నదుల్లో రెండు రాష్ట్రాల నీటి వాటాలు తేలాకనే నీటి ప్రాజెక్టులపై ముందుకు వెళ్ళాలని సూచించారు. రాయలసీమకు నీళ్ళు అవసరం అని తెలిపారు. ఏపీ, తెలంగాణలో నీటి అంశాలను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన తరువాత సెంటిమెంట్ ఎగిరిపోయిందని.. ఇప్పుడు సెంటిమెంట్లు-లేవంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ తెలంగాణ సీఎం అని.. ఎన్నుకోబడిన నేత అని నామినేట్ చేయబడిన వ్యక్తి కాదన్నారు. తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదని.. పొట్టివాడు గట్టి వాడు అని అన్నారు. రేవంత్‌ను విమర్శిస్తూ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. నీళ్ళను అడ్డుపెట్టు-కుని రాజకీయాలు చేయడం తల్లిని అడ్డం పెట్టు-కుని రాజకీయం చేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నీళ్లను అడ్డుకోవద్దన్నారు. రెండు రాష్ట్రాలు నీటి పంపిణీ ప్రాజెక్టులు సమస్యలు పరిష్కరించుకోవాలని సూచనలు చేశారు. నీటి ప్రాజెక్టుల గురించి సీపీఐ ఎప్పుడూ సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. కాళేశ్వరం అవినీతిమయం అయిందని ఆరోపించారు. బనకచర్లపై మొదట మాట్లాడింది తానే అని చెప్పుకొచ్చారు. బనకచర్ల గురించి చంద్రబాబు అతిగా మాట్లాడారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్లను తెర మీదికి తెచ్చారన్నారు. కాంట్రాక్టర్లు, రాష్ట్రం , కేంద్రం కలిసి ప్రాజెక్టు కడతామని చెప్పారని.. బనకచర్ల గురించి మొదట మాట్లాడాల్సింది తెలంగాణ ముఖ్యమంత్రితో అని.. అలా చేయకపోవడం వల్ల విమర్శలు వచ్చి తెలంగాణ సీఎం వ్యతిరేకించారని చెప్పుకొచ్చారు. బనకచర్ల ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదన్నారు. మొదట పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నారు. బనకచర్ల 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని.. 2 లక్షల కోట్లు- అవుతుందని తెలిపారు. వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టు-కోవాలని నారాయణ సూచనలు చేశారు.

# ఫామ్ హౌజ్‌లో శిశుపాలుడు

**- దుబాయ్‌లో కేదార్‌నాథ్‌తో ఉన్న సంబంధం ఏమిటో**

**- నీటి పంపకాలపైచర్చ జరిగితే ఎందుకీ విమర్శలు**

**- కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎంపి చామల**



**హైదరాబాద్,జులై 18( వెలుతురు):**
సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బకు కుదేలై మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి మరింత దోచుకుంటామని కలలుగన్న కేసీఆర్ కుటుంబం ఆలోచనలను ప్రజలు ముందే గ్రహించి.. వారిని ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చామల మాట్లాడారు.కేదార్ అనే వ్యక్తి దుబాయ్‌లో డ్రగ్స్ కారణంగా చనిపోయినట్లు తేలింది. ఆయనకు కేటీఆర్‌కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దుబాయ్‌లో కేదార్‌తో పెట్టుబడులు పెట్టించిందెవరు? సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పేముందని అన్నారు. గతంలో పదేళ్లు చర్చ లేకుండా అసెంబ్లీ నడిపారు. గతంలో జీవోలపై మంత్రులకే తెలియకుండా చేశారు. ఇప్పుడు రచ్చ, చర్చ అని ఆరోపణలు చేస్తున్నారు. కేంద్ర జలశక్తి శాఖ ఇరురాష్ట్రాల సీఎంలను దిల్లీకి పిలిపించింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై నెలకొన్న సమస్యలపై చర్చించేందుకే వారిని రప్పించినట్లు- ప్రెస్‌నోట్‌కూడా విడుదల చేసింది. దానిని పక్కన పెట్టి బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చించారంటూ బిఆర్ఎస్ నేతలు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఊదరగొట్టారు. ఇలా చేయడం సరికాదని చామల పేర్కొన్నారు. ఈ మేరకు దుష్ప్రచారం చేయడాన్ని కేటీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేండ్లు అబద్ధాలు ఆడిన శిశు పాలుడు పామ్ హౌస్ లో పడుకుండు.. కేటీఆర్ రెండు వేసుకొని ఖమ్మం పోయినట్లు ఉండు అని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొందరగా ఐదేండ్లు పూర్తి కావాలని కేటీఆర్ తహతహలాడుతుండని , రేవంత్ రెడ్డి లీకు వీరుడా.. గ్రీకు వీరుడా.. అనేది ఫామ్ హౌస్ కు పోయి మీ నాయనను అడుగు చెప్తడు అని ఆయన వ్యాఖ్యానించారు. వైట్ ఛాలెంజ్ చేసి వెంట్రుకలు, కిడ్నీ, లివర్ ఇస్తా అని ఇచ్చి ఉంటే ఈ డౌట్ వచ్చేది కాదని, కేదార్ తో హైలైట్ పబ్ పెట్టించింది ఎవరు అని అన్నారు. అంతేకాకుండా.. ప్రగతి భవన్ లో ఉండి ప్రగతి లేని పాలన చేశారని, కనీసం మంత్రులకు చెప్పకుండా జీవోలు విడుదల చేశారన్నారు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి. బనకచర్ల మీద చర్చ జరగలేదని రేవంత్ రెడ్డి ఆబద్ధాలు చెప్పిండని కేటిఆర్ అంటుండని, రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల మీద చర్చ అని కేంద్ర జలశక్తి లేక విడుదల చేసిందన్నారు. మీ అయ్య లెక్క అపెక్స్ మీటింగ్ కు పోకుండా తప్పించుకోలేదని, వ్యాపారం కోసం దోచుకుందామని ఫోన్ ట్యాప్ చేసిండు అనుకున్నా అని, సొంత చెల్లె ఫోన్ కూడా ట్యాప్ చేసిన దుర్మార్గుడు కేటీఆర్ అని ఆయన మండిపడ్డారు. లోకల్ బాడీ ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ పాస్ అయినా కాకున్నా బీసీలకు 42శాతం ఇస్తా అని చెప్పగలవా?దమ్ముందా కేటీఆర్ నీకు? అని ఆయన సవాల్ విసిరారు.

# సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం

**- చట్టాలకు మరింత పదను**

**- వచ్చే అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లు**

**- డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు**



**అమరావతి,జులై 18( వెలుతురు):**
సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు- ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు తెలిపారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటి శాఖ కార్యదర్శులతో నేడు జరిగిన ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరిగిదని ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర శాసన సభ భవనంలోని తమ ఛాంబరులో కమిటీ- సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు మరియు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ తో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ -క్రై-మ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేయడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు- తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబందించి కేవలం 4 శాతం కేసులు మాత్రమే రిజిస్టరు అయ్యాయని, మొత్తం రూ.960 కోట్లు- మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేయడం జరిగిందని గత ఏడాది నివేదికలు వెల్లడిచేస్తున్నట్లు- ఆయన తెలిపారు. ఈ లెక్కన ఏడాది దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ క్రైమ్ మోసాలు జరుగుచున్నట్లు- ఆయన తెలిపారు. మోస పూరిత యాప్స్ ను రూపొందించే వారిపై మరియు సిస్టమ్స్ లో వాటిని లోడ్ చేసేవారిపై కేసులు పెట్టే అవకాశం ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం లేదని, అయితే ఆ చట్టానికి సవరణ చేయడం ద్వారా గ్రాస్ రూట్ లెవిల్ లో క్రైమ్ సిండికేట్ మొత్తాన్ని నియంత్రించే విధంగా నూతన చట్టాన్ని తీసుకురానున్నామన్నారు. ఇందుకు సంబందించి సమగ్రమైన నివేదికను తమ కమిటీ- త్వరలో శాసన సభ స్పీకర్ కు నివేదిదించనున్నట్లు- ఆయన తెలిపారు. డిజిటల్ అరెస్టు చేసినట్లు- మోసపూరితమైన కాల్స్, సందేశాలు రావడం వల్ల ఎంతో మంది అమాయకులు భయభ్రాంతులకు గురై ఆత్మహత్యలు కూడా చేసుకుంటు-న్న సంఘటనలు సమాజంలో చోటు చేసుకుంటున్నాయన్నారు. అసలు డిజిటల్ అరెస్టు అనే విధానమే లేదని, ఇటువంటి మోసపూరితమైన కాల్స్, సందేశాలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇటు- వంటి మోసాలకు సంబందించిన సమాచారాన్ని 1930 కు వెంటనే ఫిర్యాదు చేసిన-ల్గ÷టెతే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 40 మంది ఆపరేటర్లు మూడు షిఫ్టుల్లో పనిచేసే విధంగా సి.ఐ.డి. శాఖ కాల్ సెంటర్ ను నిర్వహించడం జరుగుచున్నదని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నామని, ఏడాది కాలంలో ఈ సైబర్ -క్రై-మ్స ను పూర్తి గా అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలనేది తమ కమిటీ- యొక్క ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. వాట్సాప్ గవర్నెన్సు కూడా ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్నదని, లక్ష్యానికి మించి దాదాపు 10 లక్షల ట్రాన్సాక్షన్స్ ఈ వాట్సాప్ గవర్నెన్సు ద్వారా జరిగాయని, ఈ ఎ÷-లాట్ ఫార్మ్ ద్వారా కూడా సైబర్ -క్రై-మ్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యంగా నాలుగు రకాలైన సైబర్ క్రైమ్స్ ద్వారా ప్రజలను మోసగించడం జరుగుచున్నదన్నారు. తక్కువ వడ్డీ ఋణాల యాప్స్, బెట్టింగ్ యాప్స్, కాల్ సెంటర్ల ద్వారా పోర్న్ వీడియోలు, లింకులు పంపించడం మరియు బ్యాంక్ ఓటిపిలను అడగం ద్వారా సైబర్ మోసాలు జరుగుచున్నాయన్నారు.

ఇటు- వంటి నేరాలను నియంత్రించేందుకు ప్రభుత్వం తన వంతు కృషి చేస్తున్నదని, అయితే ప్రజలు కూడా వీటి విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరస్తుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన ఆయన కోరారు. అంతకు ముందుకు శాసన సభ కమిటీ హాల్లో చైర్మన్ మరియు ఆంధప్రదేశ్ శాసనసభ డిప్యూటీ- స్పీకర్ కె. రఘు రామకృష్ణ రాజు అధ్యక్షతన జరిగిన ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, డిప్యూటీ- సెక్రటరీ కె.రాజకుమార్, కమిటీ- సభ్యులు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, పి విష్ణు కుమార్ రాజు, గురజాల జగన్మోహన్, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com